JAYABHERIDAILY.COM
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి । ఆదివారం 26-04-2026
Medchal - Malkajgiri । Sunday 26-04-2026
Follow: jayabherinews
సంపుటి : 02 । సంచిక : 329
పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 329 । Pages : 8 । ₹: 5

**విలేకర్లు కావలెను**
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com


## కేసీఆర్ నిర్మించిన పునాదుల పైనే కవిత పార్టీ

- తెలంగాణ అస్తిత్వానికి అసలైన వారసురాలిని తానే అని ప్రజలకు సంకేతం
- పార్టీలో తనను పక్కన పెట్టి, అవినీతి పరులైన పందికొక్కుల్ని కేసీఆర్ నెత్తిన పెట్టుకున్నారని కవిత చేసిన ఆరోపణ
- తెలంగాణ గడ్డపై ఇప్పుడు అసలైన టీఆర్ఎస్ పోరు మొదలైంది



**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 25 :**

టీఆర్ఎస్ పేరుతో పార్టీని ప్రారంభించిన కల్వకుంట్ల కవిత తన రాజకీయ ప్రస్థానంలో ఒక సాహసోపేతమైన మలుపు తీసుకున్నారు. కేవలం ఒక కొత్త పార్టీని స్థాపించడమే కాకుండా, తన తండ్రి కేసీఆర్ నిర్మించిన రాజకీయ పునాదుల పైనే ఎదిగేలా ఆమె రెడీ చేసుకున్న రూట్ మ్యాప్ తెలంగాణ రాజకీయాల్లో కొత్త మార్పులు తీసుకు రానుంది. ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత బీఆర్ఎస్ పార్టీని టీఆర్ఎస్ గా మార్చే ఆలోచన ఉందని కేటీఆర్ చెప్పారు. దీనికి కారణం ప్రజలు బీఆర్ఎస్ పేరు మార్పుతో అనుబంధం కోల్పోయినట్లుగా ఫీలవుతున్నారని కూడా చెప్పారు.

...మిగతాది 2 లో




6 లో

# కవిత కొత్త పార్టీ

- తెలంగాణ రాజకీయాల్లో కొత్త మలుపు
- టీఆర్ఎస్ అంటే తెలంగాణ రాష్ట్ర సేన అని చెప్పిన కవిత
- తెలంగాణ వస్తే బానిస సంకెళ్లు పోతాయనుకున్నాం కానీ వ్యక్తిగత స్వేచ్ఛ పోయిందంది
- తెలంగాణను వ్యతిరేకంచిన వారికి ఎమ్మెల్యే సీట్లు ఇచ్చారు
- కవిత 'టీఆర్ఎస్:. బీజేపీ, బీఆర్ఎస్ రియాక్షన్ ఇదే!

**జయభేరి, మేడ్చల్ :**

తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. రాష్ట్ర రాజకీయాల్లో మరో కొత్త పార్టీ అడుగుపెట్టింది. బీఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె కవిత కొత్త పార్టీని ప్రకటించింది. శనివారం ఉదయం మేడ్చల్ జిల్లాలోని మునీరాబాద్‌లో ఏర్పాటు చేసిన పార్టీ ఆవిర్భావ సభలో ఆమె తన కొత్త పార్టీ పేరును అధికారికంగా ప్రకటటించి. అంతకు ముందే ఆమె సభా వేదికపై అమరవీరుల స్థూపం, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి, బతుకమ్మతో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి నివాళులర్పించింది. అనంతరం అలాగే పార్టీ జెండాను కూడా ఆవిష్కరించారు. తన పార్టీ పేరు టీఆర్ఎస్‌గా ప్రకటించారు. టీఆర్ఎస్ అంటే తెలంగాణ రాష్ట్ర సేన అని కవిత చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇది తన జీవితంలో మర్చిపోలేని రోజని ఆమె చెప్పుకొచ్చారు. తెలంగాణ కోసం ఉద్యమంలో ఎంతో మంది ప్రాణాలర్పించారు.. ఉద్యమంలో బతుకమ్మ ఎత్తుకుని ఊరూరా తిరిగా.. బతుకమ్మ వచ్చిన తర్వాత ఉద్యమానికి ఊపొచ్చిందని కవిత తెలిపారు.

తెలంగాణ వచ్చి 12 ఏళ్లైనా మన కలలు నెరవేరలేదని.. కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ఉద్యమరథం దారితప్పిందని చెప్పుకొచ్చారు. తెలంగాణ వస్తే బానిస సంకెళ్లు పోతాయనుకున్నాం కానీ వ్యక్తిగత స్వేచ్ఛ పోయిందంది కవిత.. ఎవరి ఫోన్ ఎవరు వింటున్నారో కూడా తెలియని భయం చాలా మందిలో ఉందన్నారు. తెలంగాణను వ్యతిరేకంచిన వారికి ఎమ్మెల్యే సీట్లు ఇచ్చారు.. కానీ పార్టీ కోసం అండగా నిలిచిన వారిని గాలికి వదిలేశారు. అధికారం వచ్చాక కేసీఆర్‌కు మమకారం పోయింది. అందుకే చెబుతున్నా ఆయన మన కేసీఆర్ కాదు.. మారిన కేసీఆర్ .. ప్రాణాలు అడ్డం పెట్టుకొని రాష్ట్రాన్ని కాపాడాల్సిన సైన్యం కావాలని కవిత చెప్పుకొచ్చారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందన్న దానికి తనను పార్టీలో నుంచి తీసేశారని.. అవినీతి చేసిన పందికొక్కులను పక్కన చేర్చుకున్నారని కవిత ఆరోపించారు.

...మిగతాది 2 లో

## కొత్త డీజీపీగా సీవీ ఆనంద్?



**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 25 :**

తెలంగాణకు కొత్త పోలీస్ బాస్ రానున్నారు. తదుపరి డీజీపీగా 1991 బ్యాచ్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ నియమితులయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత డీజీపీ శివధర్‌రెడ్డి ఈ నెల 30న పదవీ విరమణ చేయనుండటంతో.. యూపీఎస్సీ పంపిన ముగ్గురు సీనియర్ల జాబితాలో అత్యంత సీనియర్ అయిన ఆనంద్ వైపు ప్రభుత్వం మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. హోంశాఖలో ఇటీవల జరిగిన ఐపీఎస్ బదిలీలు కూడా ఈ మార్పును ధృవీకరిస్తున్నాయి. ఈ నెలాఖరులోగా దీనిపై అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది. తెలంగాణకు కొత్త డీజీపీ రానున్నారు. సీనియర్ ఐపీఎస్ అధికారి, 1991 బ్యాచ్‌కు చెందిన సీవీ ఆనంద్‌ను తదుపరి డీజీపీగా నియమించేందుకు ప్రభుత్వం దాదాపు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ప్రస్తుతం రాష్ట్ర డీజీపీగా బాధ్యతలు నిర్వహిస్తున్న శివధర్‌రెడ్డి ఈ నెల 30న ఉద్యోగ విరమణ పొందనున్నారు.

...మిగతాది 2 లో

## అజార్, కోదండరామ్ లకు గ్రీన్ సిగ్నల్

- స్వయంగా కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 25 :**

తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా కీలక నిర్ణయం తీసుకున్నారు. గవర్నర్ కోటాలో ఇద్దరు ఎమ్మెల్సీల నియామకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మాజీ టీమిండియా క్రికెటర్ అజారుద్దీన్, ఎం. కోదండరాం ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలకు గవర్నర్ ఆమోదం తెలిపారు. దీంతో అజారుద్దీన్, కోదండరాం ఇద్దరూ మండలికి వెళ్లడం ఖరారైంది. గత ఏడాది ఆగస్ట్ 30న ఈ ఇద్దరిని ఎమ్మెల్సీలుగా నియమించాలని తెలంగాణ కేబినెట్ తీర్మానం చేసి గవర్నర్‌కు పంపింది. అయితే అప్పటి నుంచి ఈ ఫైల్ పెండింగ్‌లోనే ఉంది.ఇప్పుడు గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో పరిస్థితి మారింది. ముఖ్యంగా అజారుద్దీన్ మంత్రి పదవి.. ఆయన ఎమ్మెల్సీ అభ్యర్థిత్వంపైనే ఆధారపడి ఉండటంతో తాజా నిర్ణయంతో ఆయన మంత్రిగా కొనసాగడం స్పష్టమైంది.

**స్వయంగా కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..**

తెలంగాణ కేబినెట్ లో మంత్రిగా ఉన్న అజారుద్దీన్.. పదవిలో కొనసాగాలంటే ఏప్రిల్ 30 లోపు శాసనమండలి సభ్యుడిగా ఎన్నికవ్వడం తప్పనిసరి.. మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వారు ఆరు నెలల లోపు ఏదో ఒక సభలో సభ్యత్వం పొందాల్సి ఉంది.. ఒకవేళ ఏప్రిల్ 30 లోపు గవర్నర్ నుంచి గ్రీన్ సిగ్నల్ రాకపోతే అజారుద్దీన్ తన మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే.. ఇంతకాలం గవర్నర్ కోటాలో పెండింగ్ లో ఉన్న అజారుద్దీన్, కోదండరాం పేర్లను పరిశీలించాలని.. గ్రీన్ సిగ్నన్ ఇవ్వాలని.. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా కలిసి సుధీర్ఘంగా చర్చించారు. ఈ క్రమంలోనే.. వారి అభ్యర్థిత్వాలకు గవర్నర్ ఆమోదించారు.

## హిట్ తక్కువ.. హిస్టరీ ఎక్కువ

2 లో

## హైదరాబాద్ నుంచి అంతరిక్షం

- ప్రపంచ అగ్రగామిగా నిలవాలన్న తెలంగాణ లక్ష్య సాధనలో ఇదొక కీలక మైలురాయి
- దేశ అంతరిక్ష పరిశోధనలో ప్రైవేటు రంగంలో రూపొందించి అభివృద్ధి చేసిన మొట్టమొదటి రాకెట్
- తక్కువ సమయంలోనే ఆర్బిటల్ ప్రయోగ దశకు చేరుకోవడం ఒక అద్భుతమైన విజయం




**జయభేరి, హైదరాబాద్ :**

ప్రముఖ ఎరోస్పేస్ సంస్థ స్కైరూట్ అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించిన విక్రం 1 ఆర్బిటల్ రాకెట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. హైదరాబాద్ నుంచి అంతరిక్షం పేరుతో స్కైరూట్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు సంస్థ ప్రతినిధుల సమక్షంలో ముఖ్యమంత్రి విక్రం 1 రాకెట్‌ను ప్రారంభించారు. ఏరోస్పేస్ రంగంలో ప్రపంచ అగ్రగామిగా నిలవాలన్న తెలంగాణ లక్ష్య సాధనలో ఇదొక కీలక మైలురాయిగా నిలుస్తుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అన్నారు. జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించడంతో ఈ రాకెట్‌ను శ్రీహరికోటలోని సతీష్ ధావన్ SDSC అంతరిక్ష కేంద్రంలో ఉన్న ప్రయోగశాలకు తరలిస్తారు. హైదరాబాద్ మామిడిపల్లిలోని జీఎంఆర్ ఏరోస్పేస్ - ఇండస్ట్రియల్ పార్క్‌లో నెలకొల్పిన SkyrootAకు చెందిన మాక్స్‌క్యూ డిజైన్ ఫెసిలిటీలో

...మిగతాది 2 లో

## చంద్రబాబుకు అవార్డు



**జయభేరి, విజయవాడ, ఏప్రిల్ 25 :**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు మరో అరుదైన జాతీయ స్థాయి గౌరవాన్ని అందుకోబోతున్నారు. దేశంలోని ప్రతిష్ఠాత్మక మీడియా సంస్థ ఎకనమిక్ టైమ్స్ ప్రకటించిన 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ 2025' అవార్డుకు ఆయన ఎంపికయ్యారు. రాష్ట్రంలో పాలనను పరుగులు పెట్టిస్తూ, వ్యాపార నిర్వహణను సులభతరం చేస్తూ ఆయన అమలు చేస్తున్న విప్లవాత్మక విధానాలకు గుర్తింపుగా ఈ పురస్కారం వరించింది. ఈ అవార్డును అందుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం ముంబైలో పర్యటించనున్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'తో పాటు 'స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్' వంటి విధానాలను పక్కాగా అమలు చేస్తూ, రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంలో చంద్రబాబు చూపుతున్న చొరవను ఎకనమిక్ టైమ్స్ జ్యూరీ ప్రత్యేకంగా ప్రశంసించింది. ముఖ్యంగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే రాష్ట్రానికి సుమారు రూ.20 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను తీసుకురావడంలో ఆయన సఫలీకృతం కావడం ఈ అవార్డు ఎంపికలో కీలక పాత్ర పోషించింది. పారిశ్రామిక అనుమతుల ప్రక్రియను సరళతరం చేయడం, టెక్నాలజీ, ఐటీ, ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ వంటి భవిష్యత్ రంగాల్లో ఏపీని దేశంలోనే అగ్రగామిగా నిలపాలనే ఆయన లక్ష్యాన్ని జ్యూరీ కొనియాడింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా హైదరాబాద్‌ను ప్రపంచ ఐటీ పటంలో నిలబెట్టిన అనుభవాన్ని ప్రస్తుత నవ్యాంధ్ర నిర్మాణంలోనూబాబు ప్రదర్శిస్తున్నారని పేర్కొంది.

▶▶ మొదటిపేజీ తరువాయి

## కవిత కొత్త పార్టీ

**కవిత 'టీఆర్ఎస్'.. బీజేపీ, బీఆర్ఎస్ రియాక్షన్ ఇదే!**

తెలంగాణ రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శనివారం (ఏప్రిల్ 25) సరికొత్త రాజకీయ పార్టీని ప్రకటించి సంచలనం సృష్టించారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లో జరిగిన భారీ ఆవిర్భావ సభలో తన పార్టీ పేరును 'తెలంగాణ రాష్ట్ర సేన' (TRS)గా ఆమె నామకరణం చేశారు. గతంలో తన తండ్రి కేసీఆర్ స్థాపించిన పార్టీ పేరునే (టీఆర్ఎస్) స్వల్ప మార్పుతో మళ్ళీ తెరపైకి తీసుకురావడం విశేషం. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. భావోద్వేగానికి లోనయ్యారు. తెలంగాణ ఉద్యమంలో జాగృతి సంస్థ ద్వారా తాను పోషించిన పాత్రను గుర్తు చేసుకున్నారు. "వచ్చిన తెలంగాణ దారి తప్పింది. సామాజిక తెలంగాణ రథచక్రం విరిగిపోయింది. గతంలో రాష్ట్రాన్ని పాలించిన కుటుంబంలో నేను భాగమైనందుకు కొన్ని విషయాల్లో, ముఖ్యంగా ఇసుక మాఫియా వంటి అంశాల్లో సిగ్గుపడుతున్నాను. కానీ, తెలంగాణ సాధించిన కుటుంబంలో ఉన్నందుకు గర్వపడుతున్నాను" అని ఆమె వ్యాఖ్యానించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే ఐదు ప్రధాన అంశాలను 'పాంచజన్యం' పేరుతో ఐదు హామీలను కవిత ప్రకటించారు.

**1. విద్య:** ప్రైవేట్ పాఠశాలల్లోనూ ఉచిత విద్య. **2. వైద్యం:** ఏ ఆస్పత్రిలోనైనా ఉచిత వైద్య సేవలు. **3. వ్యవసాయం:** రైతే రాజు నినాదాన్ని నిజం చేయడం. **4. ఉపాధి:** యువతకు రూ. 2 లక్షల నుంచి రూ. 20 కోట్ల వరకు రుణాలు. మొదటి ఏడాదిలోనే 4 లక్షల ఉద్యోగాల భర్తీతో పాటు, ఉద్యమకారుల కోసం లక్ష సూపర్‌న్యూమరీ పోస్టుల కేటాయింపు. **5. సామాజిక న్యాయం:** అన్ని వర్గాల వారి సంక్షేమానికి ప్రాధాన్యత.

కవిత ప్రకటనపై బీఆర్ఎస్ నేత పటోళ్ల కార్తీక్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. టీఆర్ఎస్ పార్టీపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సంఘం (ECI) నిబంధనల ప్రకారం.. పాత పార్టీల పేర్లను పోలిన పేర్లతో కొత్త పార్టీలను అనుమతించరని ఆయన స్పష్టం చేశారు. ఇది కేవలం ప్రజలను గందరగోళానికి గురిచేసే ఎత్తుగడ మాత్రమేనని కొట్టిపారేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదిక X ద్వారా పేర్కొన్నారు. మరోవైపు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు స్పందిస్తూ.. తెలంగాణలో ఎన్ని పార్టీలు వచ్చినా బీజేపీకి వచ్చే నష్టం లేదని ధీమా వ్యక్తం చేశారు. గతంలో టీఆర్ఎస్, ఇప్పుడు బీఆర్ఎస్, మళ్లీ ఇప్పుడు పుట్టబోయే టీఆర్ఎస్ అంటూ ఎద్దేవా చేశారు. ప్రజలు అవినీతి రహిత మోదీ పాలన వైపే ఉన్నారని, తెలంగాణలో బీజేపీయే అధికారంలోకి వస్తుందని ఆయన పేర్కొన్నారు. మొత్తానికి కవిత కొత్త పార్టీ ప్రకటనతో తెలంగాణ రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది.

## కొత్త డీజీపీగా సీవీ ఆనంద్?

ఈ నేపథ్యంలో.. కొత్త డీజీపీ ఎంపిక ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. ఇందుకు సంబంధించి కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇప్పటికే ముగ్గురు అర్హులైన అధికారుల పేర్లతో కూడిన జాబితాను రాష్ట్రానికి పంపింది. యూపీఎస్సీ పంపిన ఆ జాబితాలో సీవీ ఆనంద్‌తో పాటు 1994 బ్యాచ్‌కు చెందిన వినాయక్ ప్రభాకర్ ఆప్టే, సౌమ్య మిశ్రా పేర్లు ఉన్నాయి. అయితే ఈ ముగ్గురిలో సీవీ ఆనంద్ అత్యంత సీనియర్ కావడం, క్షేత్రస్థాయిలో శాంతిభద్రతల నిర్వహణలో ఆయనకు ఉన్న అపార అనుభవం ఆయనకు కలిసి వచ్చే అంశాలు. ప్రస్తుతం హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆనంద్.. గతంలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా పనిచేసి సమర్థవంతమైన అధికారిగా గుర్తింపు పొందారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఐపీఎస్ అధికారుల బదిలీలు కూడా సీవీ ఆనంద్ డీజీపీ అవుతారనే ప్రచారానికి మరింత బలం చేకూర్చాయి. హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న ఆనంద్‌ను ఆ బాధ్యతల నుంచి తప్పించి.. ఆ స్థానాన్ని శిఖాగోయెల్‌కు అప్పగించారు. ఇది ఆయనను డీజీపీ పదవికి కేటాయించడానికేనని పోలీస్ వర్గాలు భావిస్తున్నాయి. ఒకవైపు సీనియారిటీ, మరోవైపు ప్రభుత్వ నమ్మకాన్ని గెలుచుకున్న అధికారి కావడంతో సీవీ ఆనంద్ పేరు దాదాపు ఖరారైనట్లేనని తెలుస్తోంది. ప్రస్తుత డీజీపీ శివధర్ రెడ్డి పదవీ కాలం ముగిసేలోగా.. అంటే ఈ నెలాఖరులోపు కొత్త డీజీపీ నియామకానికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు వెలువడనున్నాయి. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఆమోదం లభించిన వెంటనే హోంశాఖ జీవో విడుదల చేయనుంది.

ఇక తెలంగాణలో పలువురు సీనియర్ ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. 1994 బ్యాచ్‌కు చెందిన శిఖాగోయెల్‌ను హోంశాఖ ముఖ్యకార్యదర్శిగా నియమించారు. ప్రస్తుతం ఆమె విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా ఉన్నారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు తెలంగాణ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో(టీజీసీఎస్‌బీ) డైరెక్టర్‌గానూ కొనసాగాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఏసీబీ డైరెక్టర్‌గా ఉన్న 2004 బ్యాచ్ ఐపీఎస్ డా.తరుణ్‌జోషిని ఫ్యూచర్‌సిటీ కమిషనర్‌గా బదిలీ చేశారు. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబీ) ఐజీపీగా ఉన్న 2006 బ్యాచ్ ఐపీఎస్ సుమతిని మల్కాజిగిరి కమిషనర్‌గా నియమించారు.

## కేసీఆర్ నిర్మించిన పునాదులపైనే కవిత పార్టీ

అయితే బీఆర్ఎస్ పార్టీని మళ్లీ టీఆర్ఎస్ గా మార్చేందుకు ఆసక్తి చూపించలేదు. ఇంతలోనే కవిత పార్టీ పేరును తెలంగాణ రాష్ట్ర సేనగా ప్రకటించారు. దీని వెనుక లోతైన రాజకీయ వ్యూహం ఉంది. బీఆర్ఎస్‌గా మారిన తర్వాత తెలంగాణ సమాజంలో టీఆర్ఎస్ అనే బ్రాండ్ పట్ల ఉన్న సెంటిమెంట్ అనాథగా మారిందని ఆమె గుర్తించారు. ఇప్పుడు సేన పేరుతో ఆ పాత బ్రాండ్‌ను తిరిగి సొంతం చేసుకోవడం ద్వారా, తెలంగాణ అస్తిత్వానికి అసలైన వారసురాలిని తానే అని ప్రజలకు సంకేతం ఇచ్చారు. టీఆర్ఎస్ అంటే ఇప్పుడు నా పార్టీయే అనే అర్థం వచ్చేలా ఆమె చేసిన ప్రసంగం, ఉద్యమకారులను తనవైపు తిప్పుకునే ప్రయత్నంగా కనిపిస్తోంది.

తన ప్రసంగంలో కవిత ఎక్కడా తండ్రి పట్ల మమకారం చూపలేదు. కేసీఆర్ ఒకప్పుడు ఉద్యమ వీరుడని, కానీ ఇప్పుడు ఆయన కేవలం ఒక మరమనిషిగా మారిపోయారని వ్యాఖ్యానించడం ద్వారా ఆమె తన రాజకీయ దారిని స్పష్టం చేసుకున్నారు. కుటుంబ సభ్యురాలిగా గత పదేళ్ల పాలనలోని వైఫల్యాలకు క్షమాపణలు కోరడం ద్వారా, ఆమె ప్రజల ముందు ఒక క్లీన్ ఇమేజ్ తో రావాలని ఆశిస్తున్నారు. తండ్రి నీడ నుండి బయటకు వచ్చి, సొంతంగా ఎదిగే క్రమంలో ఆమె సెంటిమెంట్లను పక్కన పెట్టేసి అత్యంత వాస్తవిక రాజకీయాలను ఎంచుకున్నారు. సామాజిక రథ చక్రం విరిగి ముక్కలైంది అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు బీఆర్ఎస్ హయాంలో అణచివేతకు గురైన వర్గాలను ఉద్దేశించినవే. రైతులకు సంకెళ్లు, దళితులకు దెబ్బలు, ఫోన్ ట్యాపింగ్‌తో నిఘా నీడన బతుకులు.. ఇవేవీ మనం కోరుకున్న తెలంగాణ కాదని ఆమె కుండబద్దలు కొట్టారు.

బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ఆత్మను కోల్పోయిందని, దానికి ప్రత్యామ్నాయంగా తాను ఒక ప్రజాస్వామ్యయుత వేదికను అందిస్తున్నానని ఆమె కన్విన్సింగ్‌గా చెప్పుకోగలిగారు. పార్టీలో తనను పక్కన పెట్టి, అవినీతి పరులైన పందికొక్కుల్ని కేసీఆర్ నెత్తిన పెట్టుకున్నారని కవిత చేసిన ఆరోపణ పార్టీ అంతర్గత సంక్షోభాన్ని ప్రతిబింబిస్తోంది. పార్టీని దోచుకునే వారికి ప్రాధాన్యత పెరిగిందని, నిబద్ధత గల వారికి స్థానం లేదని ఆమె మండిపడ్డారు. ఈ వ్యాఖ్యల ద్వారా బీఆర్ఎస్‌లో అసంతృప్తితో ఉన్న ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని తన పార్టీ వైపు ఆకర్షించేందుకు ఆమె గట్టి పునాది వేశారు. తన టీఆర్ఎస్ లో పారదర్శకత ఉంటుందని, అవినీతికి తావుండదని ఆమె హామీ ఇచ్చారు. చివరగా, తాను ఒక అమ్మగా ప్రజల కష్టాలు తీరుస్తానని చెప్పడం ద్వారా ఆమె ఒక ఎమోషనల్ కనెక్ట్ ఏర్పరచుకున్నారు.

బీఆర్ఎస్ ఒక కార్పొరేట్ సంస్థలా మారిందని, తన తెలంగాణ రాష్ట్ర సేన మాత్రం ఒక కుటుంబంలా ఉంటుందని ఆమె నమ్మించగలిగారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ఉనికిని ప్రశ్నార్థకం చేసేలా తన అడుగులు వేస్తున్నారు. తెలంగాణ గడ్డపై ఇప్పుడు అసలైన టీఆర్ఎస్ పోరు మొదలైందని ఆమె చాటి చెప్పారు. కవిత రాజకీయంతో బీఆర్ఎస్ పార్టీకి చిక్కులు తప్పకపోవచ్చనిరాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి.

# హిట్ తక్కువ.. హిస్టరీ ఎక్కువ




ప్రజల నమ్మకమే పార్టీకి ప్రాణం.. అది కోల్పోతే ఎంతటి వారైనా చరిత్ర పుటల్లో పేర్లుగా మిగలడం అనివార్యం.'తెలుగు రాష్ట్రాల రాజకీయ ముఖచిత్రం ఎప్పుడూ ఆసక్తికరమే. సిద్ధాంతాల కంటే సంచలనాలకే ఇక్కడ పెద్దపీట. పవర్‌కోసం పుట్టి.. విలీనాల్లో ముగిసిన పార్టీల కథలుమెజారిటీ పార్టీలు మనుగడ కోసం పెద్ద పార్టీల్లో కలిసిపోతున్నాయి. సిద్ధాంతం కంటే వ్యక్తుల చుట్టూ రాజకీయాలు తిరగడం వల్ల నేత వెనుకబడితే పార్టీ కనుమరుగవుతోంది. క్షేత్రస్థాయిలో బలమైన కేడర్ లేకపోవడం, కేవలం ఎన్నికల ముందే హడావుడి చేయడం కూడా పలు సందర్భాలలో కనిపించింది.తెలుగు రాజకీయ చరిత్రను గమనిస్తే.. 'ప్రజల నమ్మకమే పార్టీకి ప్రాణం.. అది కోల్పోతే ఎంతటి వారైనా చరిత్ర పుటల్లో పేర్లుగా మిగలడం అనివార్యం జాగృతి నేత, ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ పార్టీని ప్రకటించారు తెలుగు రాష్ట్రాల్లో మరోసారి 'ప్రాంతీయ పార్టీల' ప్రస్థానంపై చర్చ మొదలైంది. ఉమ్మడి ఏపినుంచి నేటి విభజిత రాష్ట్రాల వరకు తెలుగు రాజకీయ చరిత్రలో ఎన్నో పార్టీలు పుట్టాయి, కొన్ని చరిత్ర సృష్టించాయి, మరికొన్ని కాలగర్భంలో కలిసిపోయాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి గమనిస్తే ఆత్మగౌరవ నినాదంతో ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ గురించి చెప్పాలి. తెలుగు రాజకీయాల్లో ప్రాంతీయ పార్టీ అంటే గుర్తొచ్చే మొదటి పేరు తెలుగుదేశం. 1982లో నందమూరి తారకరామారావు స్థాపించిన ఈ పార్టీ కేవలం 9 నెలల్లోనే అధికారాన్ని చేజిక్కించుకుని రికార్డు సృష్టించింది. ఢిల్లీ పెత్తనానికి వ్యతిరేకంగా 'తెలుగువారి ఆత్మగౌరవం' నినాదంతో పుట్టిన ఈ పార్టీ, నాలుగు దశాబ్దాల తర్వాత కూడా నేడు ఆంధ్రప్రదేశ్‌లో అధికార పీఠంపై ఉండి తన ఉనికిని చాటుకుంటోంది. మరోవైపు, రైతు నాయకుడు ఆచార్య ఎన్.జి. రంగా స్థాపించిన కషికార్ లోక్ పార్టీ, రాజగోపాలాచారి స్థాపించిన స్వతంత్ర పార్టీ ఒకప్పుడు ఉమ్మడి ఏపిలో బలమైన ముద్రవేసినప్పటికీ, కాలక్రమేణా పెద్ద పార్టీల్లో విలీనమై అంతర్ధానమయ్యాయి. 1969లో మర్రి చెన్నారెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రజా సమితి 1971 లోక్‌సభ ఎన్నికల్లో 14స్థానాలకు గాను 10గెలిచి ప్రభంజనం సృష్టించినా, చివరకు కాంగ్రెస్‌లో విలీనమై ఒక అధ్యాయాన్ని ముగించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2008 ఆగస్టు 26న తిరుపతిలో మెగాస్టార్ చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం 18% ఓట్లు సాధించినా రెండేళ్లకే కాంగ్రెస్‌లో విలీనమైంది. మాజీ సిఎం కిరణ్ కుమార్‌రెడ్డి స్థాపించిన జై సమైక్యాంధ్ర, వి.వి. లక్ష్మీనారాయణ స్థాపించిన జై భారత్ నేషనల్ పార్టీ వంటివి ఓటర్లను ఆకట్టుకోవడంలో వెనుకబడ్డాయి. రాష్ట్రవిభజనను వ్యతిరేకిస్తూ అప్పటి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి 2014లో జై సమైక్యాంధ్ర పార్టీ పార్టీని స్థాపించారు. ఆ ఎన్నికల్లో ఈ పార్టీ ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. మెజారిటీ అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు. ఎన్నికల తర్వాత కిరణ్ కుమార్‌రెడ్డి తిరిగి కాంగ్రెస్‌లో చేరడంతో పార్టీ దెబ్బతిన్నది. తర్వాత ఆయన బిజెపిలో చేరిపోయారు. ఎన్‌టిఆర్ మరణానంతరం లక్ష్మీపార్వతి స్థాపించిన ఎన్‌టిఆర్ టిడిపి, నందమూరి హరికృష్ణ స్థాపించిన అన్నా టిడిపి కూడా వారసత్వ పోరులో నిలబడలేకపోయాయి.

ఐఎఎస్ అధికారి జయప్రకాశ్ నారాయణ 2006లో రాజకీయ సంస్కరణల కోసం స్థాపించిన లోక్ సత్తా పార్టీ కూకట్‌పల్లి నుంచి ఒక సీటు గెలిచినప్పటికీ, కాలక్రమేణా ఎన్నికల రాజకీయాలకు దూరమైంది. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికీ వివిధ ప్రజాసంబంధ అంశాలపై ఆ పార్టీ అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ పోరాటాలు సాగిస్తున్నారు. ఇక సంచలనాల కె.ఎ.పాల్ 2008లో రాజకీయాల్లోకి ప్రవేశిస్తూ ప్రజాశాంతి పేరిట ప్రాంతీయ పార్టీని స్థాపించారు. 2009లోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని స్థానాల్లో పోటీ చేసినా చెప్పుకోదగ్గ ఓట్లు సాధించలేకపోయింది. తర్వాత 2019లో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో ఈ పార్టీ అభ్యర్థులను నిలబెట్టింది. పాల్ స్వయంగా నరసాపురం లోక్‌సభ స్థానం నుండి పోటీ చేసి కేవలం 3,046 ఓట్లు (0.3%) మాత్రమే సాధించారు. 2024లో విశాఖపట్నం లోక్‌సభ స్థానం నుండి పోటీ చేసినప్పటికీ, కేవలం 7,529 ఓట్లు మాత్రమే పొంది ఓటమి పాలయ్యారు. ఈ పార్టీకి ఎన్నికల సంఘం గుర్తింపు ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో రాజకీయ ప్రభావం చాలా తక్కువనే చెప్పాలి. తెలంగాణ సాధన సమితి పేరిట ఆలే నరేంద్ర స్థాపించిన ఈ పార్టీ తర్వాత టిఆర్ఎస్ (ప్రస్తుతం బిఆర్ఎస్)లో విలీనమైంది. అలాగే తల్లి తెలంగాణ పార్టీ పేరిట ప్రస్తుత కాంగ్రెస్ ఎంఎల్‌సి, నటి విజయశాంతి స్థాపించిన ఈ పార్టీ కూడా తర్వాత టిఆర్ఎస్‌లో విలీనమైపోయింది. అయితే ఈ రెండు పార్టీలను తమ పార్టీలో చేర్చుకునేంతవరకు ఆదరించిన కెసిఆర్ తర్వాత నరేంద్ర, విజయశాంతికి మొండిచేయి చూపడమేగాక వారు పార్టీ నుంచి వెళ్లిపోయేలా వ్యవహరించారన్న విషయం ప్రచారంలో ఉంది. అటువంటి కెసిఆర్ పార్టీని వ్యతిరేకిస్తూ ఇప్పుడు స్వయంగా ఆయన కూతురు కవిత వేరుకుంపటి పెట్టడం చర్చనీయమైంది. గతంలో జై తెలంగాణ పార్టీ పేరిట పి. ఇంద్రారెడ్డి స్థాపించిన పార్టీ ఆయన మరణం తర్వాత ఉనికిని కోల్పోయింది. ఆయన సతీమణి కాంగ్రెస్ టిక్కెట్‌పై గెలిచి తర్వాత కాలంలో కెసిఆర్ పంచన చేరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాయలసీమ పరిరక్షణ సమితి పేరిట బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి స్థాపించిన పార్టీ కూడా ఎన్నికల్లో ప్రభావం చూపలేకపోయింది. విభజిత ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వారసత్వ యుద్ధం, సినీ గ్లామర్ రెండు ప్రధాన పార్టీలకు జన్మనిచ్చాయి. కాంగ్రెస్ అధిష్ఠానంపై తిరుగుబాటు చేసి వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి స్థాపించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ ఒక ప్రాంతీయ పార్టీగా అత్యంత వేగంగా అధికారంలోకి వచ్చింది.. రాజశేఖర్‌రెడ్డి వారసత్వాన్ని అందిపుచ్చుకుని 2019లో భారీ విజయాన్ని అందుకుంది. అయితే శివ కుమార్ అనే వ్యక్తి 2010 11 ప్రాంతంలోనే 'వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ' పేరును కేంద్ర ఎన్నికల సంఘం వద్ద రిజిస్టర్ చేయించారు. జగన్ మోహన్‌రెడ్డి తన పార్టీకి ఇదే పేరును వాడుతుండటంతో, శివకుమార్ అభ్యంతరం వ్యక్తం చేశారు. అసలైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తనదేనని, జగన్ తన పేరును అక్రమంగా వాడుకుంటున్నారని ఆయన కోర్టును ఆశ్రయించారు. జగన్ పార్టీని తన పార్టీలో విలీనం చేయాలని లేదా జగన్ కొత్త పేరు పెట్టుకోవాలని ఆయన వాదించారు. ఈ వివాదం నడుస్తున్న సమయంలోనే, జగన్ మోహన్‌రెడ్డి వర్గం శివకుమార్‌తో చర్చలు జరిపింది. చివరకు శివకుమార్ తన పార్టీని జగన్ నాయకత్వంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయడానికి అంగీకరించారు. దీనితో సాంకేతికంగా శివ కుమార్ స్థాపించిన పార్టీయే ప్రస్తుత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీగా కొనసాగింది. ఈ విలీనం తర్వాత, కేంద్ర ఎన్నికల సంఘం జగన్ మోహన్‌రెడ్డిని పార్టీ అధ్యక్షుడిగా గుర్తిస్తూ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి 'ఫ్యాన్' గుర్తును కేటాయించింది. మరోవైపు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో 'వైఎస్ఆర్' అంటే 'యువజన శ్రామిక రైతు' కాంగ్రెస్ పార్టీ అని అర్థం. అయితే, దివంగత వై.ఎస్. రాజశేఖరరెడ్డి ఫోటో, పేరును వాడుకోవడంపై కాంగ్రెస్ పార్టీ అప్పట్లో అభ్యంతరం వ్యక్తం చేసింది. కానీ జగన్ తన పార్టీ పేరులో వైఎస్ఆర్ అంటే 'యువజన శ్రామిక రైతు' అని స్పష్టం చేయడంతో ఆ వివాదం సద్దుమణిగింది. ఇక ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన పార్టీ సుదీర్ఘ పోరాటం తర్వాత 2024లో ఏపి ప్రభుత్వంలో భాగస్వామిగా మారి కీలక శక్తిగా ఎదిగింది. 2014, మార్చి 14న హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో జరిగిన భారీ బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ ఈ పార్టీని ప్రకటించారు. పార్టీ స్థాపించిన వెంటనే వచ్చిన 2014 ఎన్నికల్లో జనసేన నేరుగా పోటీ చేయలేదు. 'రాష్ట్ర విభజన' నేపథ్యంలో అనుభవం ఉన్న నాయకత్వం కావాలని భావించి టిడిపి బిజెపి కూటమికి మద్దతు ప్రకటించారు. ఆ ఎన్నికల్లో కూటమి విజయంలో జనసేన కీలక పాత్ర పోషించింది. 2019లో జనసేన తొలిసారిగా ఎన్నికల బరిలోకి దిగింది. వామపక్షాలు, బిఎస్‌పితో కలిసి కూటమిగా పోటీ చేసింది. మొత్తం 175 అసెంబ్లీ స్థానాలకు గాను జనసేన 137 స్థానాల్లో పోటీ చేసింది. కేవలం 1 స్థానంలో (రాజోలు రాపాక వరప్రసాద్ తర్వాత ఆయన వైసిపి తీర్థం పుచ్చుకున్నారు) మాత్రమే విజయం సాధించింది.18 లోక్‌సభ స్థానాల్లో పోటీచేసి, ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. పవన్ కళ్యాణ్ గాజువాక, భీమవరం సీట్లనుంచి పోటీ చేసి, స్వల్ప తేడాతో రెండు చోట్లా ఓటమి పాలయ్యారు. 2024 ఎన్నికల్లో జనసేన పార్టీ టిడిపి, బిజెపిలతో కలిసి 'మహాకూటమి'గా పోటీ చేసింది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదనే లక్ష్యంతో పవన్ కళ్యాణ్ ఈ పొత్తుకు చొరవ తీసుకున్నారు. కూటమి ఒప్పందంలో భాగంగా జనసేన 21 స్థానాల్లో పోటీ చేసింది. పోటీ చేసిన 21కి 21 స్థానాల్లోనూ ఘన విజయం సాధించి, 100% స్ట్రైక్ రేట్ నమోదు చేసింది. పవన్ కళ్యాణ్ పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుండి 70,000 పైచిలుకు ఓట్ల మెజారిటీతో భారీ విజయం సాధించి, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కాకినాడ, మచిలీపట్నం ఎంపి సీట్లలో పోటీ చేసి, రెండు చోట్లా విజయం సాధించింది. తెలంగాణ రాష్ట్రం విషయానికొస్తే.. ఉద్యమ గడ్డపై 'గులాబీ' ప్రస్థానం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. ప్రత్యేక తెలంగాణే లక్ష్యంగా 2001లో కెసిఆర్ ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర సమితి (ప్రస్తుతం బిఆర్ఎస్) రాష్ట్రాన్ని సాధించి, పదేళ్లపాటు తిరుగులేని పాలన సాగించింది. జాతీయ ఆకాంక్షతో 2022లో బిఆర్ఎస్‌గా రూపాంతరం చెందినా, 2023 ఎన్నికల తర్వాత ప్రస్తుతం రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా తన ఉనికిని కాపాడుకునే పోరాటంలో ఉంది. జాతీయ రాజకీయాల్లోకి అడుగు పెట్టాలనే లక్ష్యంతో, పార్టీ అధినేత కె. చంద్రశేఖర్‌రావు తన ప్రాంతీయ పార్టీ పేరును 2022, అక్టోబరు 5 దసరా పండుగ రోజున మార్చారు. కేంద్ర ఎన్నికల సంఘం 2022, డిసెంబరు 8న ఈ పేరు మార్పును అధికారికంగా ఆమోదించింది. ఈ పార్టీ జాతీయ స్థాయిలో ఎదగడానికి ఇతర రాష్ట్రాల్లో కూడా తన శాఖలను ప్రారంభించింది. 2023 జనవరిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యూనిట్‌ను ప్రారంభించారు. దీనికి అధ్యక్షుడిగా మాజీ ఐఎఎస్ అధికారి తోట చంద్రశేఖర్ నియమితులయ్యారు.

అదే విధంగా అత్యధికంగా మహారాష్ట్రపై దృష్టి సారించి అక్కడ అనేక బహిరంగ సభలు నిర్వహించి, స్థానిక నేతలను పార్టీలో చేర్చుకున్నారు. మాజీ ముఖ్యమంత్రి గిరిధర్ గొమాంగ్ వంటి కీలక నేతలు చేరారు. జాతీయ కార్యకలాపాల కోసం ఢిల్లీలోని సర్దార్ పటేల్ మార్గ్‌లో పార్టీ కేంద్ర కార్యాలయాన్ని ప్రారంభించారు. అనూహ్యంగా 2023 అసెంబ్లీ తర్వాత పార్లమెంటు, ఆపై అసెంబ్లీ ఉప ఎన్నికలు, పంచాయితీరాజ్, మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్, కేంద్రంలోని అధికార బిజెపి నుంచి గట్టి దెబ్బలు తగిలిన తర్వాత పార్టీ తన జాతీయ విస్తరణ వేగాన్ని తగ్గించి, ప్రస్తుతం రాష్ట్ర స్థాయి రాజకీయాలపై ఎక్కువ దష్టి సారిస్తోంది. తెలంగాణలో వైఎస్ రాజశేఖరరెడ్డి కుమార్తె షర్మిల తన అన్న జగన్‌తో విభేదించాక వైఎస్ఆర్ టిపి పేరిట పార్టీని స్థాపించి పాదయాత్రలు చేసినా, చివరకు 2024లో కాంగ్రెస్‌లో విలీనం చేశారు. ఇక హైదరాబాద్ పాతబస్తీ కేంద్రంగా ఎఐఎంఐఎం తన బలాన్ని నిలబెట్టుకుంటూనే ఉంది కమ్యూనిస్టుల ప్రస్థానం.. మతపరమైన సమీకరణలు: 1946 నాటి సాయుధ పోరాటం నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కమ్యూనిస్టుల ప్రభావం ఉన్నప్పటికీ, 1964లో సిపిఐ, సిపిఐ (ఎమ్)గా చీలిపోవడం వారిని బలహీనపరిచింది. ప్రస్తుతం ఈ పార్టీలు ఉనికి కోసం పోరాడుతున్నాయి. మరోవైపు, హిందూత్వ సిద్ధాంతంతో బిజెపి రెండు రాష్ట్రాల్లోనూ బలపడుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో అధికార కూటమిలో భాగస్వామిగా ఉంది. తెలంగాణలో అద్వితీయ శక్తిగా ఎదుగుతోంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో 8 స్థానాలు గెలవడం దీనికి నిదర్శనం. తెలుగు రాష్ట్రాల్లో సుమారు 200లకు పైగా చిన్న పార్టీలు రిజిస్టర్ అయి ఉన్నా, నిలబడలేకపోవడానికి పలు ప్రధాన కారణాలున్నాయి.

## హైదరాబాద్ నుంచి అంతరిక్షం

విక్రం1 రాకెట్‌ను రూపొందించారు. దేశ అంతరిక్ష పరిశోధనలో ప్రైవేటు రంగంలో రూపొందించి అభివృద్ధి చేసిన మొట్టమొదటి రాకెట్ కావడం గమనార్హం. ఈ సందర్భంగా స్కైరూట్ బృందాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ రాకెట్‌ను పూర్తిగా హైదరాబాద్‌లోనే రూపొందించి, అభివృద్ధి చేయడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగా స్కైరూట్ సంస్థ ప్రతినిధులతో సమావేశమై విక్రం1 ఆర్బిటల్ రాకెట్ వివరాలను తెలుసుకుని వారితో మాట్లాడారు. అనంతరం స్కైరూట్ ఫెసిలిటీ సెంటర్ పరిశీలించారు. "ఉపగ్రహాలను అంతరిక్షంలోకి తీసుకువెళ్లేందుకు భారతదేశపు మొట్టమొదటి ప్రైవేటు ఆర్బిటల్ రాకెట్‌ను స్కైరూట్ అభివృద్ధి చేసింది. సంస్థ 2022లో తన తొలి రాకెట్‌ను ప్రయోగించగా, ఇంత తక్కువ సమయంలోనే ఆర్బిటల్ ప్రయోగ దశకు చేరుకోవడం ఒక అద్భుతమైన విజయం" అని ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. ఏరోస్పేస్ రంగంలో దేశంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని, బోయింగ్, ఎయిర్‌బస్, సాఫ్రాన్ వంటి ప్రపంచ స్థాయి సంస్థలు ఇప్పటికే మన రాష్ట్రంలో ఉన్నాయని గుర్తుచేశారు. ఏరోస్పేస్‌ను కీలక వృద్ధి రంగంగా పరిగణిస్తూ, 2047 నాటికి ఈ రంగంలో ప్రపంచ అగ్రగామిగా నిలవడమే తెలంగాణ లక్ష్యమని చెప్పారు. డిసెంబర్ 2023 నుంచి ఇంజనీరింగ్ ఎగుమతుల్లో తెలంగాణ అసాధారణ ప్రతిభ కనబరిచిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. "కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం, 2023, 24, 2024, 25 మధ్య ఇంజనీరింగ్ ఎగుమతుల్లో తెలంగాణ 117.9% అత్యధిక వృద్ధిని నమోదు చేసింది. ఈ వృద్ధికి విమాన విడిభాగాలు, రక్షణ పరికరాలు ప్రధానంగా దోహదపడ్డాయి." అని చెప్పారు. ప్రపంచ విశ్వవిద్యాలయాలు, పారిశ్రామిక దిగ్గజాలతో భాగస్వామ్యాల ద్వారా ఏరోస్పేస్ రంగం కోసం యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడంపై ప్రభుత్వం దృష్టి సారిస్తోందని ముఖ్యమంత్రి చెప్పారు. పటిష్టమైన విధానాలు, మౌలిక సదుపాయాలు, ప్రతిభ, చైతన్యవంతమైన పర్యావరణ వ్యవస్థతో స్కైరూట్ వంటి కంపెనీలకు మద్దతు ఇవ్వడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ప్రతిభావంతులకు నైపుణ్య శిక్షణ ఇవ్వాల్సిన ఆవశ్యకతను ముఖ్యమంత్రి నొక్కిచెప్పారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ (YISU), అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు (ATCs) మరియు త్వరలో ఆధునీకరించనున్న పాలిటెక్నిక్ కళాశాలల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను వివరించారు. పాఠ్యప్రణాళిక పరిశ్రమల ఆధారితంగా, అన్ని కోర్సులలో ఏకరూపంగా ఉండేలా చూసేందుకు, ATC లు, పాలిటెక్నిక్ కళాశాలలు రెండింటినీ YISU పరిధిలోకి తీసుకురావాలన్న ప్రభుత్వ ప్రణాళికలను వెల్లడించారు. "ఈ సంస్థలలోని శిక్షకులకు అత్యుత్తమ శిక్షణ ఇవ్వడంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ATC ల్లోని యువతకు టాటా టెక్నాలజీస్ శిక్షణ అందిస్తోంది" అని ముఖ్యమంత్రి వివరిస్తూ హైదరాబాద్‌లోని మల్లేపల్లిలో ఉన్న ఏటీసీని సందర్శించాల్సిందిగా స్కైరూట్ నాయకత్వాన్ని ఆహ్వానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదనపై స్కైరూట్ ఏరోస్పేస్ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు పవన్ కుమార్ చందన, స్పందిస్తూ, YISUతో కలిసి పనిచేయడానికి ఆసక్తితో ఉన్నట్టు తెలిపారు. "స్కిల్స్ యూనివర్సిటీ ఆలోచన ప్రత్యేకమైంది. ప్రతిభావంతుల అవసరాలకు ఇది సరిగ్గా సరిపోతుంది. మేము ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య నైపుణ్య శిక్షణే. YISUతో భాగస్వామ్యం కావడం మాకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది" అని అన్నారు. అంతరిక్ష సాంకేతిక రంగంలోని స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థ గతేడాది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన సందర్భంగా ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం (MoU) కుదుర్చుకున్న విషయం తెలిసిందే. విక్రం1 ఆర్బిటల్ రాకెట్ తేలికైనదే కాకుండా అత్యంత దృఢమైనదిగా రూపొందించారు. బహుళ ఉపగ్రహాలను ప్రయోగించగలిగే సామర్థ్యం ఈ రాకెట్ కలిగిఉంది. ఈ కార్యక్రమంలో స్కైరూట్ సీఈఓ పవన్ కుమార్ చందన, సహ వ్యవస్థాపకుడు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ నాగ భరత్ దాక, గ్రీన్ కో వ్యవస్థాపకుడు అనిల్ కుమార్ చలమలశెట్టి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి. అజిత్ రెడ్డితో పాటు స్కైరూట్‌కు చెందిన ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు

## భారత్అమెరికా బంధానికి కొత్త ఊపిరి

**త్వరలో ప్రధాని మోదీ, ట్రంప్ కీలక సమావేశం!**

**జయభేరి, న్యూఢిల్లీ:**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య త్వరలో జరగనున్న భేటీ అంతర్జాతీయ రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. జూన్ 15 నుండి 17 వరకు ఫ్రాన్స్‌లోని ఎవియాన్‌లో జరగనున్న జీ7 శిఖరాగ్ర సమావేశం ఈ ఇద్దరు ప్రపంచ నేతల కలయికకు వేదిక కానుంది. 2025 ఫిబ్రవరి తర్వాత ఈ నేతలు ముఖాముఖి కలుసుకోవడం ఇదే తొలిసారి. ఈ చారిత్రాత్మక సమావేశానికి పునాది వేసేందుకు అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో మే నెలలో ఢిల్లీని సందర్శించనున్నారు. మోదీట్రంప్‌ల మధ్య జరగబోయే చర్చల ముసాయిదాను ఖరారు చేయడం, ద్వైపాక్షిక సంబంధాల్లో ఉన్న అడ్డంకులను తొలగించడం రూబియో పర్యటన ప్రధాన ఉద్దేశం. గత కొంతకాలంగా భారత్‌పై ట్రంప్ చేసిన కొన్ని ప్రతికూల వ్యాఖ్యలు, పాకిస్థాన్ పట్ల ఆయన చూపిస్తున్న సానుకూల ధోరణి ఇరు దేశాల మధ్య కొంత ఉత్కంఠను పెంచాయి. అయితే, భారత్‌తో సంబంధాలను దృఢపరుచుకోవాలనే ఒత్తిడి ట్రంప్ ప్రభుత్వంపై స్పష్టంగా కనిపిస్తోంది. సంభాషణల్లో ఏర్పడిన గ్యాప్‌ను పూడ్చేందుకు అమెరికా దౌత్యపరమైన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ఇటీవల ఏప్రిల్ 17న అధ్యక్షుడు ట్రంప్ ప్రధాని మోదీని తన "స్నేహితుడు" అని సంబోధిస్తూ ప్రశంసలు కురిపించారు. పశ్చిమ ఆసియాలోని తాజా పరిణామాలు, ప్రాంతీయ భద్రతపై ఇద్దరు నేతలు ఫోన్ ద్వారా చర్చించారు. "మోదీ గొప్ప పని చేస్తున్నారు, ఆయన నాకు మంచి మిత్రుడు" అని ట్రంప్ పేర్కొనడం ఇరు దేశాల మధ్య మంచు కరుగుతోందనడానికి సంకేతం.

# సంబరంగా ఇందిరమ్మ గృహప్రవేశాలు



- మెదక్ జిల్లా నర్సాపూర్ మున్సిపాలిటీ నగరాభివృద్ధికి అభివృద్ధికి రూ.15కోట్లు
- ప్రజల శ్రేయస్సే లక్ష్యం - ప్రజాప్రతినిధులు సేవాభావంతో పనిచేయాలి
- నారాయణపూర్ గ్రామాల్లో బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి
- నర్సాపూర్ మున్సిపాలిటీ 04 ,6 వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి
- నర్సాపూర్ పర్యటనలో మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి పర్యటన

**జయభేరి, మెదక్ జిల్లా :**

నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాస్త్ర మంత్రిత్వ శాఖల మరియు మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి శనివారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ రాజ యాదవ్, గ్రంథాలయ చైర్మన్ చిలె మల సుహాసినిరెడ్డి, మెదక్ ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజి రెడ్డి ప్రజా ప్రతినిధులతో కలిసి, మంత్రి పాల్గొన్నారు. మొదటిగా నగర అభివృద్ధి పథకం కింద నర్సాపూర్ మున్సిపాలిటీ లో 15 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మ రెడ్డితో మెదక్ కలెక్టర్ ప్రతిమ సింగ్ తో కలిసి మంత్రి వివేక్ వెంకటస్వామి శంకుస్థాపన చేశారు. పర్యటనలో భాగంగా మంత్రి నర్సాపూర్ 04, 06వ వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు వార్డ్ (4th) దుద్దాల దుర్గమ్మ భర్త అశోక్ 6th వార్డు మహమ్మద్ షకీరా బేగం భర్త యూసఫ్ ఉద్దీన్ గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని, పూజలు నిర్వహించి లబ్ధిదారులతో కలిసి గృహాలను ప్రారంభించారు. అనంతరం నారాయణపూర్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమ సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా బడిబాట కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నర్సాపూర్ పట్టణ అభివృద్ధికి ప్రత్యేక మున్సిపల్ సమావేశం ఏర్పాటు చేసి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు సూచించారు. . మున్సిపాలిటీ నగరాభివృద్ధికి రూ.15 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రజల శ్రేయస్సే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రాజకీయాలకు అతీతంగా అందరికీ సమానంగా అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేయాలని సూచించారు. వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు ప్రతిరోజూ సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలతో నిత్యం ఉంటూ ఉదయం, సాయంత్రం సమయం కేటాయిస్తే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు. ప్రజా ప్రభుత్వం నిరంతరం ప్రజల కోసం పని చేస్తుందని, ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యతగా ప్రజలకు సేవ చేయాలని మంత్రి కోరారు. కొత్తగా ఎన్నికైన సభ్యులు అధికారులతో సమన్వయం చేసుకొని సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందించే విధంగా విద్యావ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ఉచితంగా అందిస్తున్నామని నమోదు పెంచుకోవాలని ఆ దిశలో జరిగే బడిబాట కార్యమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దారులు, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఇబ్రహీంపట్నం అభివృద్ధికి రూ.2 కోట్ల 15 లక్షల వరాలు

- అభివృద్ధి జోరు.. రూ.2 కోట్ల 15 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- ఇబ్రహీంపట్నం మండల అభివృద్ధిలో మరో చారిత్రాత్మక ఘట్టం నమోదు

**జయభేరి, ఇబ్రహీంపట్నం :**

ఇబ్రహీంపట్నం మండలంలో రూ.2 కోట్ల 15 లక్షలతో నెర్రపల్లి, దండుమైలారం, ముక్కునూర్, పోల్కంపల్లి గ్రామాలలో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి శ్రీకారం చుట్టారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు, విద్యా మరియు మౌలిక వసతుల అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడమే తమ సంకల్పమని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. భారీ నిధులతో చేపడుతున్న ఈ అభివృద్ధి పనులు మండల రూపురేఖలను మార్చనున్నాయని అన్నారు. ప్రజల ఆశీస్సులతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువస్తూ ఇబ్రహీంపట్నాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



**సు...** అంటే సునిషిత పరిశీలన లో అందవేసిన చేయి..
**మ...** అంటే మంచి మానవత్వం... మర్యాద కు మారుపేరు..
**తి...** అంటే తీక్షణ పరిశీలన చేసే సుగుణ గుణం.. కల మా తెలంగాణ ఆడబిడ్డ..

తెలంగాణ పోలీస్ విభాగంలో అంచలంచలుగా ఎదుగుతూ రక్షణ బాధ్యతను చేపడుతూ ఇవ్వాల మల్కాజ్ గిరి సిపిగా బాధ్యతలు అందుకుంటున్న సందర్భంలో బడుగుల సుమతి (ఐపిఎస్)కి మనస్ఫూర్తిగా జయభేరి న్యూస్ శుభాకాంక్షలు తెలియజేస్తోంది.



**కడారి శ్రీనివాస్,**
**జయభేరి న్యూస్ సీనియర్ జర్నలిస్ట్**

## ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది

- రోడ్డు పోయకుంటే గ్రామ ప్రజలు అందరూ కలిసి ధర్నా
- ఐకమత్యమే మన బలం.. అందరూ కలిసి రావాలి..

**జయభేరి, రేగొండ :**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం జూబ్లీ నగర్ కొత్తపల్లి క్రాస్ నుంచి వెళ్లే జూబ్లీ నగర్, నర్సాపూర్ ములుగు వెళ్లే రహదారిపై రోడ్డు పనుల్లో బాగంగా కంకర పోయడంతో ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది అవుతుందని, నిత్యం ప్రమాదాలు జరిగి ప్రజలు కింద పడి గాయాలపాలవుతున్నరని, తక్షణమే రోడ్డు నిర్మాణం చేసి విద్యార్థులకు, ప్రజలకు రవాణా మార్గం చేయవలసిందిగా, స్థానిక ఎమ్మెల్యే, మంత్రి సితక్క చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకుడు నరేష్, గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మెల్యే సత్యనారాయణ ఎలక్షన్ ముందు మన విలేజ్ రేగొండ మండలం జూబ్లీ నగర్ కు వచ్చి మీకు రోడ్డు చూపిస్తా.. మీ విలేజ్ కి పరకాలటు జూబ్లీ నగర్ ములుగు బస్సు వేపిస్తా.. మన గ్రామ ప్రజలను అడిగి ఓట్లు ఎంచుకోవడం జరిగింది. గ్రామ అభివృద్ధిలో ముందుంటా గుట్టవతల బుద్ధారం, గుట్ట యువతల జూబ్లీ నగర్.. మన రెండు విలేజిలో అన్నదమ్ముల అనుబంధం. మీ విలేజ్ ని అద్భుతంగా డెవలప్ చేస్తా.. బాయికాడి పోయే బాటలు పోస్తా అని ఓట్లు వేయించుకోవడం జరిగింది. కానీ ఈరోజు మన ఊరు నుండి అక్రమంగా మొరం తరలిస్తున్నారు. మన రోడ్డు ఖరాబ్ చేయడం జరిగింది. ఇప్పటికి ఆరు నెలలు నుండి వాయిదా వేయడం జరుగుతుంది. గ్రామ ప్రజలు బైక్ లపై వెళ్లే వాళ్ళు స్కిడ్ అయ్యి గాయాలతో మంచాన పడుతున్నారు. ఈరోజు సర్పంచ్, ఉప సర్పంచ్ గ్రామ పెద్దలు మొరం ఆపడం జరిగింది. దౌర్జన్యంగా పోలీసు బంధవస్తుతో మల్లి మొరం తరలిస్తున్నాడు. మన గ్రామ పరిస్థితుల గురించి ఎంత చెప్పినా కూడా మొరం తరలిస్తున్నారు. గ్రామ ప్రజలారా ఇది గమనించండి. రోడ్డు వేయడానికి ఏడు రోజులు టైం అడగడం జరిగింది. ఆ తరువాత రోడ్డు పోయకుంటే గ్రామ ప్రజలు అందరూ కలిసి ధర్నాకు రావాలని కూర్చున్నాం. ఐకమత్యమే మన బలం.. అందరూ కలిసి రావాలి.. ఇప్పటికే చాలా ఆలస్యమైంది.

## చిన్నచెరువు సుదరీకరణ చేపట్టాలి




**జయభేరి, ఉప్పల్ :**

చిన్నచెరువు సుదరీకరణ పనులు శాంక్షన్ కోసం మరోసారి హైడ్రా కమీషనర్ రంగనాథ్ ని కలిసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చెరువుల సుందరీకరణ చేయాలనీ, ప్రజలను ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలనే నిర్ణయంతో, చెరువులను అభివృద్ధి పరచాలన్నారు. చెరువుల వద్ద ప్రజలు సాయంకాలంతో పాటు సెలవురోజులలో వచ్చి గడిపేందుకు అవసరమైన వసతులు కల్పించాలని.. చెరువులవద్ద కట్ట విస్తరణ, గ్రీనరీ లైటింగ్, బెంచిలు, పూల మొక్కలు ఏర్పాటు చేసి అంత పచ్చగా ఉండేలా సుదరీకరణ చేపట్టాలన్నారు. రామంతాపూర్ డివిజన్ ఇంద్రానగర్ చిన్నచెరువు సుదరీకరణ పనులు శాంక్షన్ కోసం ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి హైడ్రా కమీషనర్ ని కలిసి పనులు ప్రారంభించాలని కోరారు. హైడ్రా కమీషనర్ రంగనాథ్ సానుకూలనుగా స్పందించి సాధ్యమైనంత త్వరగా పనులను ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## చెరువుని తలపిస్తున్న కాలేజీ పక్కన ఉన్న స్థలం

**జయభేరి, ఘట్కేసర్ :**




ఘట్కేసర్ సర్కిల్ అంకుశాపూర్ ప్రాంతంలో ACE ఇంజనీరింగ్ కాలేజీ వ్యర్థాల వల్ల వ్యవసాయ భూములు, ప్రజల ప్రాణాలకు ప్రమాదం. తక్షణ చర్యలు తీసుకోవాలని కొమ్మిడి మహిపాల్ రెడ్డి, ఘట్కేసర్ బిజెపి అధ్యక్షులు కోరుతూ.. అంకుశాపూర్ ప్రాంతంలో ఉన్న ACE ఇంజనీరింగ్ కాలేజీ యాజమాన్యం వారు కాలేజీ, హాస్టల్ నుండి వచ్చే డ్రైనేజ్, ఇతర వ్యర్థాలను సమీపంలోని వ్యవసాయ భూముల్లోకి వదిలివేస్తున్నారు.

ఈ కారణంగా అంకుశాపూర్, చందుపట్లగూడా ప్రాంతాల్లోని పంట పొలాలు పూర్తిగా దెబ్బతింటున్నాయి. ఈ వ్యర్థాలు ప్రస్తుతం ఒక చెరువు మాదిరిగా పేరుకుపోయి, తీవ్ర కాలుష్యాన్ని సృష్టిస్తున్నాయి. దీని వల్ల వ్యవసాయ భూములు పాడైపోతున్నాయి. పంటలు పండకపోవడం వల్ల రైతులకు భారీ నష్టం జరుగుతోంది. మనుషులు, పశువులకు ప్రాణాపాయం ఏర్పడుతోంది. ఇది ఒక తీవ్రమైన ప్రజా ఆరోగ్య సమస్యగా మారుతోంది. అయినప్పటికీ కాలేజీ యాజమాన్యం ఈ విషయాన్ని నిర్లక్ష్యం చేస్తోంది. వెంటనే ఈ సమస్యపై పరిశీలన చేపట్టాలి.

కాలేజీ నుండి వచ్చే వ్యర్థాలను సరైన డ్రైనేజ్ వ్యవస్థలోకి మళ్లించేలా చర్యలు తీసుకోవాలి. వ్యవసాయ భూముల్లో వ్యర్థాలు వదలకుండా కఠిన ఆదేశాలు జారీ చేయాలి. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. తక్షణ చర్యలు తీసుకోకపోతే, ఈ సమస్య మరింత తీవ్రరూపం దాల్చి ప్రజల ప్రాణాలకు, పంటలకు అపార నష్టం కలిగే ప్రమాదం ఉంది. కాబట్టి ఈ విషయాన్ని అత్యవసరంగా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలని మనవి.

## శ్రీ మహంకాళి రామ్ మందిర్ దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారం

**హాజరైన మందుముల పరమేశ్వర్ రెడ్డి**



**ఉప్పల్ :**

హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్ 1 లోని శ్రీ మహంకాళి రామ మందిర్ దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం శనివారం జరిగింది. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ గా బాబు రావు, సభ్యులుగా విపిన్ అగర్వాల్ ,రఘు సింగమనేని, మల్లాది రమాకాంత్ రెడ్డి ,అమర వాణి మేక , పెద్దోళ్ల విజయలక్ష్మి, రామేశ్వరం ధర్మరాజు,ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ప్రణీత్, ఈఓ వెంకన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంది ఆగి రెడ్డి గారు,బొపన్నపల్లి సుధాకర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు విజయ్, కంది శ్రవణ్ రెడ్డి, గణేష్ నాయక్, రమేష్ నాయక్, మురళి ముదిరాజ్, విసు, సాగ శ్రీధర్, గంగ, వాసు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఒరిజనల్ ఎప్పుడు ఒరిజనలే...

**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 25 :**

తెలంగాణలో మరో కొత్త రాజకీయ పార్టీ ఆవిర్భవించిన నేపథ్యంలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తన పార్టీకి 'తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్)' అని పేరు పెట్టడంపై బీఆర్ఎస్ పార్టీ వ్యంగ్యంగా స్పందించింది.ఈ మేరకు బీఆర్ఎస్ తన అధికారిక ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో ఓ సెటైరికల్ పోస్టు పెట్టింది. కోల్‌గేట్ టూత్‌పేస్ట్, బిస్లేరీ వాటర్ బాటిల్‌కు సంబంధించి ఒరిజినల్, నకిలీ ఉత్పత్తుల ఫొటోలను పక్కపక్కనే జోడించింది. దీనికి "ఒరిజినల్ ఎప్పటికీ ఒరిజినలే!" అనే క్యాప్షన్‌ను జత చేసింది.కవిత తన పార్టీకి టీఆర్ఎస్ అని పేరు పెట్టుకున్నప్పటికీ, తామే అసలైన పార్టీ అని బీఆర్ఎస్ ఈ పోస్టు ద్వారా పరోక్షంగా స్పష్టం చేసింది. తమ పార్టీ బ్రాండ్‌కే ప్రజల్లో ఆదరణ ఉంటుందని, కొత్తగా వచ్చిన పార్టీకి కాదని చెప్పకనే చెప్పింది. రాష్ట్రంలో అసలైన తెలంగాణ వాద పార్టీ తమదేనని చాటుకునే ప్రయత్నం చేసింది.తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత, 'తెలంగాణ రాష్ట్ర సేన' పేరుతో కొత్త పార్టీని ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ నుంచి ఈ స్పందన వచ్చింది. దీంతో టీఆర్ఎస్ పేరు చుట్టూ తెలంగాణ రాజకీయాలు మరోసారి వేడెక్కాయి.

## జర్నలిస్టులకు ఆరోగ్య శిబిరం

**జయభేరి, హైదరాబాద్ :**




జర్నలిస్టుల ఆరోగ్యం, సంక్షేమ పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నదని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి తెలిపారు. హైదరాబాద్ బేగంపేట నేచర్ క్యూర్ హాస్పిటల్ లో నిర్వహించిన మెగా జర్నలిస్టుల ఆరోగ్య శిబిరంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించిన ఈ శిబిరం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. జర్నలిస్టులు నిత్యం పని ఒత్తిడికి లోనవుతుంటారని , వారి కోసం ప్రత్యేకంగా ఇలాంటి సమగ్ర ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించడం రాష్ట్రంలో ఇదే తొలిసారి కావడం విశేషమన్నారు. జర్నలిస్టులు ప్రజాస్వామ్యంలో కీలక పాత్ర పోషిస్తూ ప్రభుత్వం-ప్రజల మధ్య వారధిగా నిలుస్తున్నారని, కష్టసాధ్యమైన పరిస్థితుల్లో పనిచేసే మీడియా ప్రతినిధుల ఆరోగ్యం కాపాడటం అత్యవసరమని ఆమె అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని వివరించారు. హైదరాబాద్ జిల్లాలో 94 మంది జర్నలిస్టులకు ₹94 లక్షలు ఆర్థిక సహాయం, 17 మందికి అనారోగ్య సహాయం అందించామని చెప్పారు. అలాగే జర్నలిస్టుల కుటుంబాలకు నెలవారీ పెన్షన్, పిల్లలకు విద్యా సహాయం, వేలాది ఆరోగ్య కార్డుల జారీ, ఉచిత బస్సు పాసులు వంటి పథకాలు అమలులో ఉన్నాయని వెల్లడించారు.

వేగంగా మారుతున్న సమాచార యుగంలో నిజ నిర్ధారణతో కూడిన బాధ్యతాయుత జర్నలిజం అవసరమని, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడంలో మీడియా పాత్ర కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. జర్నలిస్టులు ఈ ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## నెల రోజుల నుంచి ఒక్క గింజ కొన్న పాపానపోలేదు

**జయభేరి, సిరిసిల్ల :**

సిరిసిల్ల నియోజకవర్గంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను కేటీఆర్ సందర్శించారు. ఈ ప్రభుత్వం వడ్లు కొంటే మద్దతు ధర, బోనస్ ఇవ్వాల్సి వస్తుందని కొనటం లేదు. సిరిసిల్ల జిల్లాలో నెల రోజుల నుంచి కొనుగోలు కేంద్రాలకు వడ్లు తీసుకొస్తే ఇప్పటివరకు ఒక్క గింజ కొన్న పాపానపోలేదు. రైస్ మిల్ కేటాయించపోతే ఎవరు కొనాలి ఎలా తూకం వేయాలి. దళారులకు అప్పగిస్తే వాళ్ళు ఇంత కమిషన్ ఇస్తారు.. అందుకే కొనకుండా వదిలేశారు. రైతుబంధు అని చెప్పి అది కూడా ఇవ్వడం లేదని అన్నారు. సిరిసిల్లలో అధికారులను అడిగితే 1000 క్వింటాలు కూడా వడ్లు కొనలేదని అంటున్నారు. అకాల వర్షం వచ్చి ధాన్యం తడిసిపోయి పాడైపోతుందని రైతులు టార్పిలిన్ కవర్లు కొని కప్పుకుంటున్నారు. ఇంత దౌర్భాగ్యమైన ప్రభుత్వం ఎక్కడా చూడలేదు. రైతుల ధాన్యం కొనుగోలు చేయాలి.. లేదంటే మేము రోడ్డెక్కుతాం. రెండేళ్లలో మళ్ళీ మన ప్రభుత్వం వస్తుంది.. ఆ తర్వాత రైతులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని కేటీఆర్ అన్నారు.

# నేటి నుంచే నృసింహ జయంత్యోత్సవాలు

- ఇకపై ప్రతి రోజు శ్రీలక్ష్మీ నృసింహుడి గిరిప్రదక్షిణ :యాదగిరిగుట్ట ఆలయ ఈవో భవానీ శంకర్

**జయభేరి, యాదగిరిగుట్ట, ఏప్రిల్ 24 :**



యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో నేటి నుంచి నృసింహ జయంత్యోత్సవాలు ప్రారంభంకానున్నాయి. శనివారం యాదగిరి కొండపైన విలేకరుల సమావేశంలో ఆలయ ఈవో భవానీ శంకర్ మాట్లాడుతూ నృసింహ జయంత్యోత్సవాల వివరాలు వెల్లడించారు. నేటి నుంచి ఈనెల 30వ తేదీ వరకు నృసింహ జయంత్యోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు, ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈరోజు ఉదయం విష్వక్సేనారాధన,వాసుదేవ పుణ్య హవచనం, రక్షాబంధనం, రుత్విక్ వరణం, శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి అలంకార సేవతో యాగశాల ప్రవేశం,మత్స్యం గ్రహణం, అంకురారోపణ, మండద్వారతోరణ పూజ, అగ్నిప్రతిష్ట,మూర్తి కుంభ ఆరాధన, మూలమంత్ర మూర్తి మంత్ర హవనములు, నిత్య పూర్ణాహుతి జరుగుతుందని, సాయంత్రం తిరు వేంకటపతి అలంకార తిరువీధి సేవ, లక్ష్మీ నృసింహ సుదర్శన, మూలమంత్ర హవనము నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 27న ఉదయం ఆస్థాన మంటపంలో లక్ష పుష్పార్చన, శ్రీలక్ష్మీ నరసింహ స్వామి అలంకార సేవ,ద్వారతోరణ పూజ,మూర్తి కుంభారాధన, చతుఃస్థానార్చన,నృసింహ లక్ష్మీ సుదర్శన,శతకం గరుడ, మూలమంత్ర హోమములు, సాయంత్రం కాళీయ మర్ధన అలంకార సేవ జరగనున్నట్లు తెలిపారు. ఈనెల 28న ఉదయం శ్రీలక్ష్మీ నరసింహస్వామి అలంకార సేవ,యాగశాలలో ద్వారతోరణ పూజ, సాయంత్రం గరుడ వాహనంపై పరవాసుదేవ అలంకార సేవ,ఈనెల 29న ఉదయం శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి అలంకార సేవ,శ్రీలక్ష్మీ నృసింహ మూలమంత్ర గరుడ సుదర్శన శతకము సహిత మూలమంత్ర హోమములు, సాయంత్రం శ్రీరామావతారంలో స్వామి వారి దర్శనం, ఈనెల 30న ఉదయం శ్రీలక్ష్మీ నరసింహ స్వామి అలంకార సేవ,ద్వారతోరణ మాషబలి, మహా పూర్ణాహుతి, ఏకోత్తర సహస్ర కలశాభిషేకం,సహస్ర ఘటాభిషేకం,సాయంత్రం అర్చన,వేదస్వస్తి,నృసింహ ఆవిర్భావం,ఋత్విక్ సన్మానం,మహానివేదన జరుగుతుందని తెలిపారు. నృసింహ జయంత్యోత్సవాలలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకోవాలని కోరారు.

**యాదగిరిగుట్టలో ఇకపై నిత్య గిరిప్రదక్షిణం..**

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో ప్రతీ రోజు గిరిప్రదక్షిణ నిర్వహించనున్నట్లు యాదగిరిగుట్ట ఆలయ ఈవో భవానీ శంకర్ తెలిపారు. స్వాతీ నక్షత్రం మాదిరిగానే స్వామి వారి పాదాల దగ్గర నుంచి ఆలయ అధికారులు, అర్చకులు ప్రతి రోజు తెల్లవారుజామున 5 గంటలకు గిరి ప్రదక్షిణ ప్రారంభిస్తారని తెలిపారు. పాదాల దగ్గర కొత్తగా శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి పాదాలను ఏర్పాటు చేయనున్నట్లు, స్వామి వారి పాదాలను దర్శించుకొని భక్తులు గిరిప్రదక్షిణ చేసేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నర్సింహ్మమూర్తి, ఆలయ ప్రధానార్చకులు కాదూరి వెంకటాచార్యులు, బట్టర్ సురేంద్రా చార్యులు, డిఈవో నవీన్ కుమార్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కవిత నూతన పార్టీ ఆవిర్భావ సభకు తరలిన శ్రేణులు

- ఇబ్రహీంపట్నం నుంచి భారీగా తరలివెళ్లిన జాగృతి కార్యకర్తలు

**జయభేరి, ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 25 :**

తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించనున్న నూతన పార్టీ ఆవిర్భావ సభకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి కార్యకర్తలు, యువకులు, మహిళలు భారీగా తరలివెళ్లారు. మేడ్చల్ జిల్లా మునిరాబాద్‌లోని అద్వయ కన్వెన్షన్ వేదికగా జరగనున్న ఈ సభ కోసం నియోజకవర్గ నాయకుడు మంచిరెడ్డి విజయ్ కిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు వాహనాల్లో బయలుదేరారు. ఈ ర్యాలీని జాగృతి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాండురంగా రెడ్డి, విజయ్ కిరణ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రగతి లక్ష్యంగా, ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగానే కవిత నూతన రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్ర రాజకీయాల్లో ఈ పార్టీ కీలక పాత్ర పోషిస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలే ఎజెండాగా ఈ పార్టీ పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించిందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమైందని వారు విమర్శించారు. ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడమే తమ నూతన పార్టీ (టిఆర్ఎస్) ప్రధాన ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాగృతి నియోజకవర్గ స్థాయి నాయకులు, మహిళా విభాగం ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

## పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు.. బీఆర్ఎస్ నుండి ఇద్దరు సస్పెండ్



**జయభేరి, తుర్కపల్లి, ఏప్రిల్ 25 :**

తుర్కపల్లి మండలం వాసాలమర్రి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కనక నాగరాజు, అదే గ్రామానికి చెందిన తోడేటి జహంగీర్ ను బీఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి తెలిపారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ పార్టీ కట్టుబాట్లను లెక్కచేయకుండా సర్పంచ్ ఎన్నికల నుంచి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ వారి ప్రవర్తనను పరిశీలనలోకి తీసుకొని కమిటీ నివేదిక ఆధారంగా బీఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్టు తెలిపారు. కనుక నాగరాజు గ్రామ శాఖ అధ్యక్షుని పదవి నుండి తొలగిస్తూ ఆయనతో తోడేటి జహంగీర్ ను పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్టు తెలిపారు. ఎంతటి వారైనా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల సెక్రటరీ జనరల్ సాగర్ల పరమేష్ యాదవ్, నాయకులు మేకల బాలకృష్ణ యాదవ్, కసర బోయిన కనకరాజు యాదవ్ పాల్గొన్నారు.

## ఫార్మా వ్యర్ధాల ల్యాండ్ ఫిల్ ప్రతిపాదనలను నిలుపుదల చేయాలి

- కూటమి ప్రభుత్వ చర్యలను ఖండించండి సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గని శెట్టి



**జయభేరి, పరవాడ:**

రాంకీ ఫార్మసిటీలో ఫార్మా కంపెనీల వ్యర్థాలను భూములో పాతి పెట్టడానికి ల్యాండ్ ఫిల్ ప్రతిపాదనను పై ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర వెంటనే రద్దు చేయాలని కుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరో కాలుష్య కుంపటి పెట్టే చర్యలను ఉపసంహరించుకోవాలని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యు లు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. గతంలో కూడా ల్యాండ్ ఫీల్ కోసం 25 వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం 105 ఎకరాలను కేటాయించింది. 91. 44 ఎకరాలను ఉపయోగించడానికి నోటిపై చేసింది అయితే అందులో వ్యర్థాలను వేసాక ఆ భూమి కాలుష్యం కాకటంతో పాటు పరిసర ప్రాంతాల భూములు దెబ్బతిన్న పై ఆందోళనలో వ్యక్తమయని గని శెట్టి గుర్తుచేశారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులు వెంటనే రాంకీ యాజమాన్యానికి కేటాయించిన భూమిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కొత్తగా తాడి గ్రామానికి సమీపంలో 50 ఎకరాలు భూమిని కేటాయించడం ఇది అత్యంత దుర్మార్గం అన్నారు. కోస్టల్ వేస్ట్ మేనేజ్మెంట్ కు 8 96 ఎకరాలను ఉపయోగించుకోవడానికి అనుమతులు దుర్మార్గం అన్నారు. ఇప్పటికే నేషనల్ గ్రీన్ ట్రిబనాల్లో గ్రామం తరపున అలాగని సిఐటియు కేసు వేయడం జరిగిందని పర్యావరణానికి నష్టం కలిగించే ల్యాండ్ ఫిల్ ప్రతిపాదనలను కూటమి ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో మరోసారి ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదలపై కేసు వేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి దేముడు నాయుడు, జిల్లా కార్యదర్శి ఎం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు పాగింగ్

**జయభేరి, చింతపల్లి :**

గ్రామ ప్రజలు దోమల వల్ల అనేక ఇబ్బందులకు గురవుతున్నారని గుర్తించి దోమల నివారణ కోసం పాగింగ్ చెయించడం జరిగిందని తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు.శుక్రవారం సాయంత్రం గ్రామంలో దోమల నివారణకు పాగింగ్ చేపట్టిన అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంటి పరిసర ప్రాంతాల్లో మురికి నీళ్ళు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ఆమె కోరారు.

## రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి కానున్న కవితక్క

- కవితక్క నూతన పార్టీ ఆవిర్భావ సభకు మహేశ్వరం నియోజకవర్గం నుండి భారిగా తరలిన జనం
- కప్పాటి పాండురంగా రెడ్డి

**జయభేరి, మహేశ్వరం :**



తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కవితక్క ఏర్పాటు చేయనున్న నూతన పార్టీ ఆవిర్భావ సభకు మహేశ్వరం నియోజకవర్గం నుండి తెలంగాణ జాగృతి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శనివారం భారీ సంఖ్యలో తరలివెళ్లారు. మేడ్చల్ జిల్లా మునిరాబాద్‌లో జరుగుతున్న ఈ చారిత్రక సభకు మహేశ్వరం శ్రేణులు తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి, యవజన విభాగం నాయకుడు కర్నాటి చంద్రకాంత్ జెండా ఊపగా ఉత్సాహంగా, ఒక పండుగ వాతావరణంలో పయనం అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే కవితక్కకు పేద ప్రజల అండదండలు, ఆశీర్వాదం మెండుగా ఉన్నాయని పాండురంగా రెడ్డి అన్నారు. రాబోయే రోజుల్లో కచ్చితంగా రాష్ట్ర పగ్గాలు చేతబట్టి ఆమె ముఖ్యమంత్రి కావడం తథ్యమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా విస్తృత స్థాయి ప్రజాభిప్రాయ సేకరణ అనంతరం, మెజారిటీ ప్రజల ఆకాంక్షల మేరకే కవితక్క ఈ నూతన (టిఆర్ఎస్) పార్టీని ఏర్పాటు చేశారని ఆయన స్పష్టం చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించి, నిధులు దండుకోవడంలోనే నిమగ్నమైందని ఆయన తీవ్రంగా విమర్శించారు. అదేవిధంగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. తమ నూతన పార్టీ ఆవిర్భావం అనంతరం, పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్ర స్థాయిలో ఎండగడతామని, నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాడుతామని కప్పాటి పాండురంగా రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమములో మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన జిల్లా యవజన నాయకుడు కర్నాటి చంద్రకాంత్,రాయకంటి జగన్ శివరామకృష్ణ, ఇందిరమ్మ పలువురునాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలి

**జయభేరి, మేడ్చల్, ఏప్రిల్ 25:**





నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ డి విజయేందర్ రెడ్డి. శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ మందిరం లో నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన డిస్ట్రిక్ట్ మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులకు జిల్లా అదనపు కలెక్టర్ డి విజయేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ డి విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ.. అర్హులైన వారికి అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని, 252 జి ఓ ననుసరించి నియమ నిబంధనలు పాటించాలని అన్నారు. మీడియా ప్రతినిధులు ప్రజలకు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సరిగ్గా చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తారని కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించి మీడియా వ్యవస్థ పై ప్రజల నమ్మకాన్ని పెంపొందించాలని ఆయన ఆకాంక్షించారు. అక్రిడిటేషన్ ప్రక్రియ సజావుగా జరిగే విధంగా చూడాలని నియమ నిబంధనలు పాటించాలని, ఎప్పటికప్పుడు కమిటీ సభ్యులతో అన్ని విషయాలు చర్చించి ముందుకు వెళ్లాలని సూచించారు. ఎవరైనా అక్రిడిటేషన్ కోసం నకిలీ ధ్రువపత్రాలు సమర్పించినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతకుముందు కమిటీ సభ్యులు అక్రిడిటేషన్ ప్రక్రియ గురించి తమ అనుభవాలను పంచుకొని, ఈ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా సాగే విధంగా పలు సూచనలు చేశారు. అనంతరం కమిటీ సభ్యులు జిల్లా అదనపు కలెక్టర్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సభ్యులు మోతె వెంకట్ రెడ్డి, గడ్డమీది బాలరాజు, రవిచందర్, రామారావు, ప్రసాద్, భూపాల్,అబ్దుల్ సామీ, మహమూద్, డిపిఆర్వో స్వర్ణలత, సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితురాలికి ఆర్ధిక సహాయం అందడానికి "సహాయ ఫౌండేషన్"

- బాధితురాలికి రూ. 25వేలు అందజేత
- కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబం

**జయభేరి, దేవరకద్ర :**



అనారోగ్యంతో బాధపడుతున్న ఓ బాధితురాలికి సహాయ ఫౌండేషన్ శనివారం ఆర్థిక సహాయం అందడానికి కృషి చేసింది. వివరాలు విధంగా ఉన్నాయి. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వీపనగండ్ల మండలం కొప్పునూరు గ్రామానికి చెందిన పిల్లి రెడ్డి రామేశ్వరమ్మ (61) అనే వృద్ధురాలు అనారోగ్యానికి గురై చికిత్స కోసం హైదరాబాద్ లోని ఎల్బీనగర్ లోనున్న కామినేని ఆసుపత్రిలో చేరింది. అయితే ఆమెకు ఆపరేషన్ చేయడానికి లక్ష రూపాయలు ఖర్చవుతుందని వైద్యులు సూచించారు. దీంతో బాధితురాలి కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం కొరకు సహాయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ టంకరి శివప్రసాద్ యాదవ్ ను సంప్రదించారు. దీంతో ఆయన వెంటనే ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ లిబర్టీస్ మరియు సోషల్ జస్టిస్ స్టేట్ అధ్యక్షుడు ఏ. రమాకాంత్ రెడ్డి కి సమాచారం అందించారు.దీంతో ఆయన వెంటనే సానుకూలంగా స్పందించి ఆసుపత్రికి వెళ్లి బాధితురాలికి రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే వైద్యులతో మాట్లాడి ఆమెకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన కోరారు. తమకు ఆర్థిక సహాయం చేసిన వారికి బాధితురాలు పిల్లిరెడ్డి రామేశ్వరమ్మ కృతజ్ఞతలు తెలిపారు.



## ఏప్రిల్ 27న ఎరువుల దుకాణాలు బంద్

- నాగుర్ల వెంకటేశ్వర్లు, రాష్ట్ర అధ్యక్షులు
- ఉత్పత్తిదారుల విధానాలకు నిరసన
- రాష్ట్రవ్యాప్తంగా దుకాణాల మూసివేతకు పిలుపు

**జయభేరి, పరకాల, ఏప్రిల్ 25:**

ఎరువుల ఉత్పత్తిదారుల అన్యాయ విధానాలకు నిరసనగా తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ మేరకు ఏప్రిల్ 27న రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాల్లో ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్ దుకాణాలను మూసివేయాలని నిర్ణయించింది. హైదరాబాద్‌లోని బాబు ఖాన్ ఎస్టేట్‌స్‌లో రాష్ట్ర అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఎరువుల సరఫరాపై ఎఫ్ ఓ ఎల్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని, ఎలాంటి లింక్ ప్రొడక్ట్స్ లేకుండా ఎరువులు అందించాలని డీలర్లు డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధన కోసం చేపట్టిన ఈ బంద్‌ను విజయవంతం చేయాలని రాష్ట్రంలోని డీలర్ సభ్యులకు నాగూర్ల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. "మన హక్కుల కోసం - మన ఐక్యతే ఆయుధం" అని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామడుగు మనోహర్ రావు, కోశాధికారి సిద్ధి నాగరాజు, రైతు సత్యనారాయణ, జె. కె. ఎస్ గోపయ్య, పున్నమి రాజేందర్ రెడ్డి, పరకాల మండల అధ్యక్షుడు గందె వెంకటేశ్వర్లు, ప్రకాష్, కృష్ణరెడ్డి తో పాటు తదితర డీలర్లు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి




**జయభేరి, కొండమల్లేపల్లి :**

కొండమల్లేపల్లి పట్టణ మరియు పరిసర ప్రాంత హిందూ బంధువులు ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా మనవి. ఈ కార్యక్రమం ఏప్రిల్ 26 ఆదివారం సాయంత్రం కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్ రోడ్డులో గల మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్నాము. ఈ హిందూ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ శ్రీ శ్రీ పూజ్యనీయ విశాఖ తీర్థ స్వామి వారు పాల్గొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ వేదికలో హిందువులు అధిక సంఖ్యలో పాల్గొని తమ ఐక్యతను చాటాలని ఆయన కోరారు. కొండమల్లేపల్లి పట్టణ, పరిసర ప్రాంతా హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని విజయం విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు.

## స్టేజిపైనే మంత్రి వివేక్ కు ఎమ్మెల్యే కౌంటర్

**జయభేరి, మెదక్ :**

మంత్రి వివేక్ వెంకటస్వామిపై నర్సాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి విచుకుపడ్డారు. మెదక్ జిల్లా నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో కల్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడారు. ఈ ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న కష్టాలు తీర్చకుండా, సమస్యలను గాలికి వదిలేస్తున్నారని మంత్రి వివేక్ వెంకటస్వామిపై నర్సాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి విరుచుకుపడ్డారు.

# లక్ష్మీ పల్లిలో ఇంటింటికీ ఎన్ఎస్ఎస్ చైతన్యం

- మాదక ద్రవ్యాలు, వరకట్నంపై అవగాహన
- బాలికల విద్యకు ప్రాధాన్యం

**జయభేరి, దేవరకద్ర :**



పాలమూరు యూనివర్సిటీ పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-I ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం లక్ష్మీపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఏడు రోజుల శిబిరం ఐదవ రోజున శనివారం గ్రామంలో చైతన్య వాతావరణం నెలకొంది. వాలంటీర్లు సమాజంలో ఉన్న పలు సామాజిక సమస్యలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి ప్రజలలో చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, ఆర్థిక, సామాజిక నష్టాలను ప్రజలకు వివరించారు. ముఖ్యంగా యువత మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా ఉండాలని, కుటుంబ సభ్యులు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అమ్మాయిల విద్య ప్రాధాన్యంపై మాట్లాడుతూ, ప్రతి కుటుంబం తమ కుమార్తెలకు ఉన్నత విద్య అందించాల్సిన బాధ్యత ఉందని వాలంటీర్లు వివరించారు. చదువుకున్న అమ్మాయి కుటుంబానికే కాకుండా సమాజ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.వరకట్నం ఒక సామాజిక కీడు అని, దాని నిర్మూలనకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వివాహాలను సరళంగా, ఆడంబరాలు లేకుండా నిర్వహించాల్సిన అవసరాన్ని వివరించారు. అలాగే మూఢనమ్మకాల వల్ల ప్రజలు మోసపోవడం, ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవడం వంటి ఘటనలను ఉదాహరణలతో వివరిస్తూ శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచుకోవాలని సూచించారు. ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత, శుభ్రమైన తాగునీరు వినియోగం, సమతుల్య ఆహారం, వ్యాధుల నివారణ చర్యలపై గ్రామస్తులకు సూచనలు ఇచ్చారు. గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అనేక రకాల వ్యాధులను నివారించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లు ప్లకార్డ్స్, నినాదాలతో ఇంటింటికి వెళ్లి ప్రజలను చైతన్యపరిచారు. గ్రామ ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని వాలంటీర్ల సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి యువత సేవా భావంతో ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. వార్డ్ మెంబర్ రాములు గ్రామస్తులు ఈ సందేశాలను ఆచరణలో పెట్టాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. రవి కుమార్ వాలంటీర్ల సేవాభావాన్ని ప్రశంసించి, సమాజంలో మార్పు తీసుకురావడంలో ఎన్ఎస్ఎస్ పాత్ర కీలకమని పేర్కొన్నారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సమ్మర్ రెమిడీయల్ తరగతులు

**జయభేరి, పరవాడ:**

ఇంటర్మీడియట్ కమిషనర్ మరియు అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం సమ్మర్ రెమిడీయల్ తరగతులు శుక్రవారం నుండి ప్రారంభించబడ్డాయని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి,పరవాడ గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ మద్దిలి వినోద్ బాబు తెలియజేసారు. అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా మొత్తం 20 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఈ తరగతులు నిర్వహించబడుతున్నాయని. ఈ కార్యక్రమంలో ఫస్ట్ ఇయర్‌కు చెందిన సుమారు 500 మంది విద్యార్థులు, సెకండ్ ఇయర్‌కు చెందిన సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొంటూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. ఈ సమ్మర్ రెమిడీయల్ తరగతులు కేవలం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే నిర్వహించబడుతున్న నేపథ్యంలో ఫెయిల్ అయిన ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపు మరియు మెరుగైన ఫలితాల సాధన లక్ష్యంగా ప్రతి ఒక్క అధ్యాపకుడు ప్రత్యేక శ్రద్ధతో శ్రమిస్తున్నారని విద్యార్థులు అందరూ తమ చదువుపై ప్రత్యక దృష్టి సారించి, ఈ తరగతులను సమర్థవంతంగా ఉపయోగించుకొని రాబోయే పరీక్షల్లో విజయాన్ని సాధించాలని కోరారు. అదేవిధంగా రెమిడీయల్ తరగతులు పరీక్షలకు ముందు రోజు వరకు నిరంతరంగా నిర్వహించబడతాయి అని తెలిపారు.

# అంగరంగ వైభవంగా బుగిడి పుట్టినరోజు వేడుకలు




**జయభేరి, పరవాడ:**

జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా కార్యదర్శి బుగిడి గోవిందరావు జన్మదిన వేడుకలు వారి స్వగృహం నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుగిడికి మండల జనసేన నాయుకులు హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తూ నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నతమైన స్థాయిలో ఉండాలని మనస్సు పూర్తిగా పరమేశ్వరుడిని కోరుకొంటునట్టు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకుడు అర్జిల్లి అప్పలరాజు,మంత్రి గిరి ప్రసాద్, బొంది దుర్గారావు,సమ్మంగి అప్పారావు,చింతకాయల ముత్యాలు మండలంలో జనసేన పార్టీ నాయుకులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో పరవాడ స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ మృతి

- జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ దిగ్భ్రాంతి

**జయభేరి, పరవాడ:**

అనకాపల్లి స్పెషల్ బ్రాంచ్ విభాగంలో పనిచేస్తూ, పరవాడ పి.ఎస్ పరిధిలో స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కె.పి.ఆర్.వి.ఎన్.ప్రసాద్ (హెచ్.సి 3585) శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మరణించారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ప్రతి శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగే స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది వారాంతపు రిపోర్టులు ఇచ్చేందుకు ప్రసాద్ సుజాతనగర్ నుండి అనకాపల్లికి తన బైక్‌పై వెళ్ళుతుండగ సబ్బవరం మండలం ఇరువాడ వద్ద ఆనందపురం తుని ఎన్ హెచ్ 16 జాతీయ రహదారిపై ప్రయాణిస్తుండగా వెనుక నుండి వచ్చిన ఒక కారు వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.2000 బ్యాచ్‌కు చెందిన ప్రసాద్ విశాఖపట్నం సిటీలో కానిస్టేబుల్‌గా తన వృత్తి జీవితాన్ని ప్రారంభించి తన సుదీర్ఘ సర్వీసులో 2వ టౌన్, 4వ టౌన్ శాంతిభద్రతల విభాగం, హార్బర్, స్టీల్ ప్లాంట్ మరియు పెందుర్తి ట్రాఫిక్ విభాగాల్లో మరియు ఎం.వి.పి.కాలనీ క్రైమ్ మరియు విశాఖపట్నం సిటీ స్పెషల్ బ్రాంచ్ లో సమర్థవంతంగా పనిచేశారు. 2022 జిల్లాల విభజన అనంతరం అనకాపల్లి జిల్లాకు కేటాయించబడిన ఆయన పరవాడ పీ.ఎస్ పరిధిలో అత్యుత్తమ సేవలు అందించారు. క్షేత్రస్థాయిలో ముందస్తు సమాచారాన్ని సేకరించడంలో మరియు విధి నిర్వహణలో ఆయన చూపిన చొరవ జిల్లా పోలీస్ శాఖకు ఎంతో గర్వకారణంగా నిలిచింది.ఇటీవల ప్రసాద్ కుమారుడు చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను, జిల్లా ఎస్పీ చేతుల మీదుగా నగదు పురస్కారం మరియు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఆ ఆనందం మరువకముందే ఈ విషాదం చోటుచేసుకోవడం పట్ల తోటి ఉద్యోగులు, మిత్రులు కన్నీటి పర్యంతమవుతున్నారు. ఒక మంచి వ్యక్తిని, నిబద్ధత కలిగిన అధికారిని కోల్పోయామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మృతుని కుటుంబానికి పోలీస్ శాఖ అన్ని విధాలా అండగా ఉంటుందని ఈ సందర్భంగా అధికారులు భరోసా ఇచ్చారు.

# నేడు దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ పర్యటన

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ఆదివారం ఆయా మండలాలలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ముందుగా ఉదయం 9:30 గంటలకు భూత్పూర్ మండలం కొత్త మొల్గరలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభిస్తారు. అలాగే 10: 30 గంటలకు భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల వద్ద కూడా వరి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు కొత్తకోట మండలం పాలెంలో వ్యవసాయ డ్రోన్ల ప్రారంభోత్సవ కార్యక్రమాలలో కూడా ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొంటారు. మధ్యాహ్నం 1లకు కొత్తకోట మండలం వడ్డే వాటా తండాలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొంటారు. 2 గంటలకు మదనాపురం మండలం దంతనూరులో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో కూడా ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొంటారని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు పైసలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు.

# ప్రజల ఇబ్బందులు తగ్గించేందుకు చర్చలు సఫలం

- సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఆర్టీసీ కార్మికులు

**జయభేరి, యాదగిరిగుట్ట:**




ఆర్టీసీ కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు. ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వ చర్చలు సఫలం కావడంతో యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపోలో శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులకు చిత్రపటాలకు ఆర్టీసీ కార్మికులతో కలిసి పాలాభిషేకం చేశారు. అనంతరం బీర్ల అయిలయ్య ఆర్టీసీ బస్సును నడిపి కార్మికులకు అండగా ప్రభుత్వం ఉంటుందని హామీ ఇచ్చారు. ఆర్టీసీ కార్మికులతో చర్చలు సఫలం కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వంలో 50 రోజుల పాటు ఆర్టీసీ కార్మికులు సమ్మె చేసినా పట్టించుకోలేదని, ఆర్టీసీని పూర్తిస్థాయిలో నష్టాల్లోకి తీసుకెళ్లారని విమర్శించారు. అదే ప్రజాపాలనలో మూడు రోజుల్లో చర్చలు జరిపి సమ్మెను విరమింపజేశామని తెలిపారు. 11శాతం ఫిట్‌మెంట్ ఆమోదం వల్ల ఆర్టీసీ కార్మికుల దీర్ఘకాల డిమాండ్ నేరవేర్చినట్లే అని, ప్రజల ఇబ్బందులు తగ్గించేందుకు చర్చల సఫలం అనంతరం బస్సులు రోడ్డెక్కడం అభినందనీయమన్నారు. ఆర్టీసీ కార్మికుల 31 డిమాండ్ల పరిష్కారం పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉంది. నర్సంపేట ఆర్టీసీ డ్రైవర్ మరణించిన శంకర్ గౌడ్ నివాళులర్పిస్తూ వారి కుటుంబానికి ప్రకటించిన ఆర్థిక సాయం, ఇందిరమ్మ ఇల్లు, ఉద్యోగాన్ని ప్రభుత్వం ఇస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికులు ప్రజాసేవలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిగణించి డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. ఉద్యోగ భద్రత,వేతనాల వంటి అంశాలను ప్రభుత్వం దృష్టి సారిస్తుందని,కార్మికుల సంక్షేమం కోసం అవసరమైన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బందులు కలకుండా అందరూ కలిసి పనిచేయాలని సూచించారు. ప్రతీ కార్మికుడికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ నేతలు గుండ్లపల్లి భరత్‌గౌడ్, బందారపు భిక్షపతి, గుండ్లపల్లి శ్రీరాంగౌడ్, చీర శ్రీశైలం, ఎరుకల హేమేందర్‌తో పాటు ఆర్టీసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మన్యంకొండలో వెంకటేశ్వర స్వామి తిరుచ్చి సేవ

- అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చిన స్వామివారు


**జయభేరి, దేవరకద్ర :**



మహబూబ్ నగర్ జిల్లా లోని ప్రధాన దేవాలయమైన మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామి వారి తిరుచ్చి సేవా పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి శనివారం రాత్రి స్వామి వారి తిరుచ్చి సేవ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ కార్యక్రమాన్ని కనుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భగుడి నుండి శోభాయ మానంగా అలంకరించిన తిరుచ్చి వాహనంపై స్వామి వారిని దేవస్థానం ముందున్న రథమండపం వరకు ఊరేగింపుగా తీసుకోవచ్చారు. పురోహితుల వేదమంత్రాలు, సన్నాయి వాయిద్యాలు, కాగడాల వెలుతురుల మధ్య స్వామి వారి ఊరేగింపు ముందుకు కదిలింది. ఈ సందర్భంగా మండపంలో స్వామివారికి దేవస్థానం చైర్మన్ అళహరి మధుసూదన్ కుమార్ ఆధ్వర్యంలో పలు పూజా కార్యక్రమాలను సాంప్రదాయ రీతిలో నిర్వహించారు. అనంతరం స్వామివారిని మళ్లీ పల్లకిలో గర్భగుడిలోకి తీసుకెళ్లి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త అళహరి మధుసూదన్ కుమార్, అళహరి రామకృష్ణ, ప్రధాన పూజారులు రాజేష్, నరసింహయ్య, ఈఓ శ్రీనివాసరాజు, పర్యవేక్షకుడు నిత్యానంద చారిలతోపాటు దేవస్థానం సిబ్బంది, పురోహితులు, వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ తల్లి పండగ మాహోత్సవానికి గోడపత్రిక ఆవిష్కరణ

**జయభేరి, పరవాడ:**



మండల కేంద్రం పరవాడ శివాలయం రోడ్ లో కొలువుతీరిన బ్రాహ్మణి ముత్యాలమ్మ తల్లి పండగ మహోత్సవమును ఈనెల 30వ తేదీన ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ సన్నాహాలు చేస్తుంది. పండగ మహోత్సవంలో భాగంగా నిర్వహించబోయే కార్యక్రమాలకు సంబంధించి ముద్రించిన గోడ పత్రికను శనివారం సాయంత్రం అమ్మవారి ఆలయం వద్ద ఉత్సవ కమిటీ పెద్దలు చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ఉత్సవాల్లో భాగంగా 27వ తేదీ సోమవారం రాత్రి 7 గంటల నుండి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో మహిళలకు ముగ్గుల పోటీలు, 30వ తేదీ జాతర రోజు తెల్లవారు 5 గంటల నుంచి అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమాలు దర్శనాలు, మధ్యాహ్నం 12 గంటల నుంచి ఆలయ ప్రాంగణంలో భారీ అన్న సమారాధన, సాయంత్రం కోలాట నృత్యాలు,డీజే డాన్సులు,బాణాసంచా కాల్పులు తో అణుపు ఉత్సవం అనంతరం 8 గంటల నుండి అమ్మ వారి ఆలయం వద్ద లక్కీ ఈవెంట్స్ నెల్లూరు, రాజమండ్రి ముద్దుగుమ్మలచే మెగా డాన్స్ హంగామా అనే కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.స్థానిక నాయకులు,గ్రామ పెద్దలు, భక్తులు, ప్రజలు అమ్మవారి జాతర మహోత్సవంలో పాల్గొని జయప్రదం చేయాలని ఉత్సవ కమిటీ పెద్దలు కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ పెద్దలు పైల రామచంద్రరావు, పైలా అప్పల నాయుడు, చీపురుపల్లి సన్యాసిరావు, రాజాన సత్యం,గండి నమోబాబు,బండారు వెంకటరమణ,బండారు శ్రీనివాసరావు,పైల కాకినాడ చిన అప్పారావు,పైల పైడం నాయుడు,గెడ్డం నాగేశ్వరరావు,పిళ్ళా జగదీష్ తదితర పెద్దలు ,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ కు హజరు కాని అధికారులపై ఎమ్మెల్యే ఫైర్

**జయభేరి, విజయవాడ :**

రామవరప్పాడులో ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పాల్గోన్నారు. అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజా దర్బార్ కార్యక్రమానికి హాజరుకాని అధికారులపై ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఫైర్ అయ్యారు.

ప్రోటోకాల్ పాటించని అధికారులు సస్పెండ్ కు సిద్ధంగా ఉండండి.. 400 పైన ప్రజా సమస్యల అర్జీలు వచ్చాయి. అధికారులకు బాధ్యత లేదా అని ప్రశ్నించారు. అధికారులకు ప్రభుత్వం జీతం ఇచ్చేది ప్రజల సమస్యలను తీర్చడానికి. ఇది ప్రైవేట్ కార్యక్రమం కాదు ప్రభుత్వం చేపట్టిన ప్రజా దర్బార్. త్వరలోనే రామవరప్పాడులో అన్న క్యాంటీన్, పోలీస్ స్టేషన్ భవన ఏర్పాటు చేస్తానని అన్నారు.

# నీటి సమస్యకు పరిష్కారం

- కౌన్సిలర్ స్వప్న రాంప్రసాద్ గౌడ్ ప్రత్యేక చొరవతో సమస్యకు పరిష్కారం



**జయభేరి, శామీర్ పేట్, ఏప్రిల్ 25 :**

అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 15 వ వార్డులో గత కొంత కాలంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. కౌన్సిలర్ నెమూరి స్వప్న రాంప్రసాద్ గౌడ్ ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేసిన బోర్ పాయింట్ విజయవంతమైంది. ఈ పని పూర్తవడంతో ఎన్నో రోజులుగా నీటి కోసం ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఇక్కట్లు తప్పాయి. అయితే ఈ వార్డులో గత కొన్ని నెలలుగా ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీరి సమస్యలను దృష్టిలో ఉంచుకుని కౌన్సిలర్ స్వప్న రాంప్రసాద్ గౌడ్ అధికారులతో సమన్వయం అవుతూ త్వరితగతిన పనులు పూర్తి చేసి తాగునీటి సరఫరా విజయవంతంగా పూర్తి చేశారు. కాగా ఈ పనులు పూర్తి కావడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ కౌన్సిలర్ స్వప్న రాంప్రసాద్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ వార్డులో ప్రజలు ఎదుర్కుంటున్న నీటి సమస్యకు నేటితో చెక్ పెట్టామని తెలిపారు. ప్రజల ముఖ్యమైన అవసరాలు తీర్చేందుకు తాము ఎల్లప్పుడూ ముందుంటామని స్పష్టం చేశారు. రాబోవు రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతూ అందరికీ అందుబాటులో ఉంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కన్ రెడ్డి మాలతి మాధవరెడ్డి, కౌన్సిలర్ మౌనిక బాబు,స్థానిక నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సార్ నగర్ లో కూల్చివేతలు

**జయభేరి, హైదరాబాద్ :**

హైకోర్టు ఆదేశాల మేరకు ఫుట్ పాత్ ఆక్రమణలపై జి హెచ్ ఎం సి అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఎస్సార్ నగర్, బికే గూడ ప్రాంతాల్లో అక్రమంగా ఫుట్ పాత్ లను ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్న వారిపై జిహెచ్ఎంసి అధికారుల ఉక్కుపాదం మోపారు. హైకోర్టు ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ చేపట్టిన జిహెచ్ఎంసి అధికారులు ఎస్సార్ నగర్ పోలీస్ స్టేషన్ నుండి బి కె గూడ చౌరస్తా వరకు ఫుట్ పాత్ ఆక్రమణలను పోలీస్ బందోబస్త్ మధ్య కూల్చివేతలు చేపట్టారు.



## హెల్మెట్,సీసీ కెమెరాలతో భద్రత పెంచుకుందాం

- దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు
- గున్నేపల్లి సర్పంచ్ పొన్నాల ప్రణవి ఉమేష్ రెడ్డి

**జయభేరి, దంతాలపల్లి, ఏప్రిల్ 25 :**

"ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, ఇళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని భద్రతను పెంపొందించుకోవాలి" అని దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు సూచించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గున్నేపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన కళాజాత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మూఢనమ్మకాలు, మహిళలపై అత్యాచారాలు, వేధింపులు, డయల్ 100 సేవల వినియోగం వంటి అంశాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు, గంజాయి వినియోగం, ఆన్‌లైన్ గేమింగ్ ప్రమాదాలు, మహిళలు మరియు చిన్నారుల రక్షణకు సంబంధించిన చట్టాలపై కూడా వివరించారు. అపరిచితులు లేదా అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే డయల్ 100కు సమాచారం అందించడంతో పాటు సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గున్నేపల్లి గ్రామ సర్పంచ్ పొన్నాల ప్రణవి ఉమేష్ రెడ్డి ఉప సర్పంచ్ ఉప్పల కృష్ణయ్య, వార్డ్ సభ్యులు ఉపేందర్, విజయ, కానిస్టేబుళ్లు సాయి కృష్ణ, సురేష్, కళాజాత బృంద సభ్యులు వడ్లకొండ సతీష్, మాదాసి తిరుపతి, మచ్చ పృధ్విరాజ్, మంద ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

- అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో



**జయభేరి, తొర్రూరు, ఏప్రిల్25 :**

విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో తెలిపారు.ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 30 రోజుల పాటు సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు నిర్వహించే వేసవి శిక్షణ శిబిరాన్ని శనివారం డివిజన్ కేంద్రంలోని సమీకృత వసతి గృహంలో అడిషనల్ కలెక్టర్ ప్రారంభించారు.ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, ఎస్సీ అభివృద్ధి శాఖ జిల్లా అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మాట్లాడారు.ప్రభుత్వం విద్యారంగానికి ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు వసతి గృహాలు, గురుకులాలు ఏర్పాటు చేసి ఆ వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. వేసవి శిక్షణ శిబిరాలతో నైపుణ్యాలు పెంపొందించుకోవచ్చని, విద్యతో పాటు ఇతర నైపుణ్యాలు పెంపొందించుకోవడం అవసరమని తెలిపారు.విద్యార్థులు ఎక్కువగా మొబైల్ ఫోన్‌లకు అలవాటు పడ్డారని, వాటిలో వీడియోగేమ్స్, కార్టూన్స్‌చూస్తూ శారీరక శ్రమ లేకుండా గడుపుతున్నారని, వీటి నుంచి దూరం చేయడానికి ఈ శిబిరాలు దోహదం చేస్తాయన్నారు. వసతి గృహాల్లోని విద్యార్థులకు మెరుగైన పౌష్టికాహారం కోసం డైట్ చార్జీలు, వ్యక్తిగత పరిశుభ్రత నిమిత్తం కాస్మోటిక్ చార్జీలు 40 శాతం మేర ప్రభుత్వం పెంచిందని గుర్తు చేశారు.మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. పేద బిడ్డలకు నాణ్యమైన విద్య అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. వేసవి సెలవుల్లో విద్యార్థులకు నైపుణ్యాలు పెంపొందించేందుకు శిక్షణ శిబిరాలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసరావు మాట్లాడుతూ....వసతి గృహాల విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దే లక్ష్యంతో వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి విద్యార్థులు హాజరు కానున్నారని, మే 24 వరకు శిబిరం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎల్ పీఓ ఆర్ పుల్లారావు,ఎంపీడీవో కూస వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్, వార్డెన్లు సదానందం, మధురిమ తదితరులు పాల్గొన్నారు.

## జన గణన ప్రక్రియపై అవగాహన తప్పన సరి



**జయభేరి, తుర్కపల్లి, ఏప్రిల్ 25 :**

తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో భారత రాజ్యాంగం చట్ట భద్రత కల్పించిన జనాభా గణన 2027 నిర్వహణపై మండలంలోని తహసిల్దార్, ఎంపీడీవో ఎంఈఓ సమక్షంలో సూపర్వైజర్లకు ఎనిమరేటర్లకు, పంచాయతీ కార్యదర్శులకు, జిపిఓలకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రవికుమార్ మాట్లాడుతూ ఈ జనాభా గణన అనేది రెండు విడతలలో జరుగునని మొదటి విడతలో భాగంగా ఇండ్ల జాబితా, ఇండ్ల గణన మే 11 నుండి జూన్ 29 వరకు క్షేత్రస్థాయిలోకి ఎనిమిరేటర్లు, సూపర్వైజర్లు కీలకంగా వ్యవహరిస్తూ సమాచారాన్ని సేకరించడం జరుగుతుందని, రెండో విడతలో భాగంగా ఫిబ్రవరి 2027 మాసంలో పూర్తిస్థాయి సమాచార నిమిత్తమై గణన చేయడం జరుగుతుందని, ఈసారి గత జనాభా గణన విధానానికి పూర్తిగా విభిన్నంగా డిజిటల్ విధానంలో సమాచారాన్ని కచ్చితంగా, వేగంగా సేకరించడం జరుగుతుందన్నారు. ఈ జనాభా గణనలో ప్రత్యేకంగా స్వీయ గణన ద్వారా గ్రామంలో లేదా పట్టణంలో గల ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, యువకులు, గ్రామ పెద్దలు వారి కుటుంబాలకు సంబంధించినటువంటి వివరాలను వారే నమోదు చేసుకునే విధంగా ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. ఇట్టి విషయాన్ని విస్తృత స్థాయిలో అవగాహన ఏర్పరిచి ఏప్రిల్ 26నుండి మే 10వరకు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని అధిక మొత్తంలో స్పందించి స్వీయ గణన చేసుకోవాలని అన్నారు.

# ప్రజలకు అమ్మనై పాలన అందిస్తా..

- కర్కోటక నియంత ప్రభుత్వాన్ని తరిమేసేందుకు పాంచజన్యం పూరిస్తున్న
- కేసీఆర్ ఆత్మలేని మరబొమ్మ.. ఆయన గుంటనక్కలు, తోడేళ్ల చేతిలో బందీ అయ్యాడు
- మునీరాబాద్ వేదికగా టీఆర్ఎస్ పార్టీని ప్రకటించిన కల్వకుంట్ల కవిత
- పసుపు, నీలం, ఆకుపచ్చ రంగుల్లో పార్టీ జెండా
- ఉచిత విద్య, ఉచిత వైద్యం, వ్యవసాయం, ఉపాధి, సామాజిక న్యాయం ఇరుసుగా మా పార్టీ పని చేస్తుంది
- తెలంగాణకు అన్యాయం జరుగుతున్న బీజేపీ బానిస ఎంపీలు మాట్లాడ్డలేరు
- తెలంగాణకు ఏమైనా జరిగితే ప్రాణం పెట్టి పనిచేసే పార్టీ కావాలి
- అందుకే తెలంగాణ రాష్ట్ర సేన పార్టీతో మీ ముందుకు వస్తున్నాం
- తెలంగాణ రాష్ట్ర సేన అధినాయకురాలు కల్వకుంట్ల కవిత





**జయభేరి, మేడ్చల్ – హైదరాబాద్ :**

అమ్మనై తెలంగాణ ప్రజలకు పరిపాలన అందిస్తానని కల్వకుంట్ల కవిత ప్రకటించారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్ లోని ప్రొఫెసర్ జయశంకర్ ప్రాంగణం (అద్వయ కన్వెన్షన్)లో శనివారం ఉదయం తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) పార్టీని ప్రకటించారు. కర్కోటక, రాక్షస రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తరిమేసేందుకు టీఆర్ఎస్ పాంచజన్యాన్ని పూరిస్తున్నానని అన్నారు. భారీ సంఖ్యలో తరలివచ్చిన అభిమానుల కోలాహలం మధ్య పార్టీ పేరును ప్రకటించారు. తన కోసం తరలివచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, ఉచిత విద్య, ఉచిత వైద్యం, వ్యవసాయం, ఉపాధి, సామాజిక న్యాయం అనే పంచ సూత్రాలే ఇరుసుగా తమ పార్టీ పని చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఇప్పుడు ప్రధాన ప్రతిపక్షంగా ఈ ఐదు రంగాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమిస్తామని.. రెండున్నరేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చి ఆయా సమస్యలకు పరిష్కారం చూపిస్తానని తెలిపారు. ఉద్యమకాలంలో ప్రజల కోసం పరితపించిన కేసీఆర్ ఇప్పుడు గుంటనక్కలు, తోడేళ్ల చేతిలో బంది అయ్యారని.. ఆయన మన కేసీఆర్ కాదు మరబొమ్మ అన్నారు. తెలంగాణాకు ఏదైనా జరిగితే ప్రాణం పెట్టి పని చేసే పార్టీ కావాలని అందుకోసమే తాను టీఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేస్తున్నానని తెలిపారు.

### రేవంత్ రెడ్డి కర్కోటకుడు.. నియంత

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...కర్కోటక, నియంత సీఎం అని మండిపడ్డారు. వెలుగుమట్లలో అన్ని పర్మిషన్లు ఉన్న సరే అక్కడి ప్రజల ఇళ్లను కూల్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ బాధతో ఒక గర్భిణీకి అబార్షన్ అయితే ఆమె తండ్రి రోదన కళ్ల ముందు ఇంకా మెదులుతుందని చెప్పారు. రెండు నెలల చిన్నారిని కాళ్లతో తన్ని చంపితే ఇప్పటికీ కూడా కేసు పెట్టలేదన్నారు. గురుకులాల్లో విషం పెట్టి విద్యార్థులను చంపుతుంటే ఈ ప్రభుత్వం స్పందించటం లేదని విమర్శించారు. కర్ల రాజేష్ అనే యువకుడిని లాకప్ డెత్ చేస్తే ఇప్పటికీ కూడా చర్యలు తీసుకోలేదన్నారు. అందుకే ఈ ముఖ్యమంత్రిని కర్కోటక, నియంత ముఖ్యమంత్రి అంటున్నానని చెప్పారు. రాష్ట్రంలో ఇప్పుడున్న మూడు పార్టీలు కుటుంబ పాలన, అవినీతి, బంధుప్రీతితో నిండిపోయాయని చెప్పారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయటం కాంగ్రెస్ అజెండా అయితే పెద్ద సార్ ఫామ్ హౌస్ లో ఉండి...చిన్న సార్ ను సీఎం చేయాలన్నది బీఆర్ఎస్ అజెండా అని చెప్పారు. ఇక సామాజిక న్యాయాన్ని ఖతం పట్టించటమే బీజేపీ సింగిల్ అజెండా అని కవిత అన్నారు. ఈ మూడు పార్టీల మీద అలుపెరగని పోరాటం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర సేన సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

### అమ్మగా పరిపాలన అందిస్తా..

తెలంగాణలో 3.50 కోట్ల మంది ప్రజలకు అమ్మనై పరిపాలన అందిస్తానని కవిత చెప్పారు. అమ్మతనంతో పాలన చేస్తేనే బిడ్డల కష్టం తెలుస్తుందన్నారు. తెలంగాణలో ఏళ్ల తరబడి నడిచిన భూస్వామ్య వ్యవస్థపై ఎందరో మహానుభవులు పోరాడితేనే సమానత్వం వచ్చిందన్నారు. మలిదశలో కేసీఆర్, ఉద్యమకారులు పోరాడితే కొత్త రాష్ట్రం వచ్చిందన్నారు. ఇప్పుడు తాము రాజకీయ శక్తితో పాటు ప్రజా పోరాటాలను మిళితం చేసి సామాజిక తెలంగాణ సాధిస్తామని చెప్పారు. తల్లి జేబు చూడదని, కడుపు చూస్తుందని కవిత చెప్పారు. కచ్చితంగా రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా తామే ఉంటామని... మరో రెండేళ్లలో అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు.

### పాంచజన్యం పేరుతో ఐదు హామీలు..

తెలంగాణ రాష్ట్ర సేన అజెండాను కవిత వివరించారు. పాంచజన్యం పేరుతో ఐదు అంశాలపై హామీ ఇచ్చారు. ముఖ్యంగా ఉచిత విద్య, ఉచిత వైద్యం, రైతు సంక్షేమం, ఉపాధి, సామాజిక న్యాయం అనే అంశాలపై దృష్టి పెడతామని ప్రకటించారు. కేజీ నుంచి పీజీ వరకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లలో చదివిన కూడా ప్రజలపై రూపాయి భారం పడని వ్యమని చెప్పారు. ఎంత పెద్ద ఆరోగ్య సమస్యకైనా కార్పొరేట్ వైద్యం చేయించుకున్న సరే ప్రజలకు ఆ వైద్యాన్ని ఉచితంగానే అందించే బాధ్యత తనదని కవిత స్పష్టం చేశారు. ఇక రైతు సంక్షేమం అంటే రైతుకు గౌరవం వచ్చేలా కృషి చేయటమేనన్నారు. తాము రైతులమని గర్వంగా చెప్పుకునేలా చేస్తామన్నారు. 24 గంటల ఉచిత కరెంట్, యూరియ సహా రైతు సంక్షేమానికి చేయాల్సివన్నీ చేస్తామని స్పష్టం చేశారు. రైతును రాజు చేయటమే లక్ష్యమన్నారు. ఇక ఉపాధి విషయంలోనూ తమకు స్పష్టమైన విజన్ ఉందని కవిత చెప్పారు. యువతకు ఉపాధి అంటే కేవలం ఉద్యోగం మాత్రమే కాదన్నారు. వారి వద్ద మంచి వ్యాపార ఆలోచన ఉంటే 2 లక్షల నుంచి 20 కోట్ల వరకు ప్రభుత్వమే రుణం అందించి వారిని ప్రోత్సహిస్తుందని స్పష్టం చేశారు. అదే విధంగా తాము అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే ఒకటే నోటిఫికేషన్ లో 4 లక్షల ఉద్యోగాలు ఇస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారులు తమ యవ్వనాన్ని ఉద్యమంలో కోల్పోయారని చెప్పారు. వారి కోసం జూన్ 2, 2014 ను కటాఫ్ తేదీగా నిర్ణయిస్తూ లక్ష సూపర్ న్యూమరీ ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఇక సామాజిక న్యాయం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తామన్నారు. హిందీలో తియ్యగా మాట్లాడి బీఆర్ఎస్, కాంగ్రెస్ లు మైనార్టీలను మోసం చేశాయని కవిత చెప్పారు. మైనార్టీలతో పాటు అన్ని వర్గాలకు రాజకీయ అధికారం కోసం తమ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. మహిళ భద్రతకు ప్రాధాన్యం ఇవ్వటంతో పాటు చిరు ఉద్యోగులు, వ్యాపారులు, కాంట్రాక్టర్లను కడుపులో పెట్టుకొని చూసుకుంటామన్నారు.

### కేసీఆర్ పాలనలో దారి తప్పిన తెలంగాణ రథ చక్రం

తెలంగాణ సాధించుకున్న తర్వాత కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రథ చక్రం దారి తప్పిందని కవిత అన్నారు. తెలంగాణ ప్రజల ఆశలు, ఆర్తిని అర్థం చేసుకోవటంలో బీఆర్ఎస్ పూర్తిగా విఫలమైందన్నారు. సామాజిక తెలంగాణ రథ చక్రం పూర్తిగా విరిగి ముక్కలైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ కలలతో తెలంగాణ తెచ్చుకున్నామో అవి నిజం కాలేదన్నారు. తెలంగాణ వస్తే బానిస సంకెళ్లు పోతాయని భావిస్తే...రైతులకు బేడీలు వేశారన్నారు. ఇసుక దందా మీద ప్రేమతో దళితుల మీద లాఠీలు విరిగాయని గుర్తు చేశారు. ఫోన్లు ఎక్కడ వింటారోనని వ్యక్తిగత స్వేచ్ఛ లేకుండా బతకాల్సి వచ్చిందని... దారుణమైన నిఘా నీడలో తెలంగాణ అంతా బతికిందని చెప్పారు. ఆనాడు తెలంగాణ కోసం ఆస్తులు అమ్ముకున్న వాళ్లంతా ఇప్పుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలకు అన్యాయం జరిగిందన్నారు. ఉద్యమకారులు ఒక హోదా మాత్రమే కోరుకున్నారని...పదేళ్లు అధికారంలో ఉండి కనీసం వారికి నామినేటెడ్ పోస్టులు కూడా ఇవ్వలేదని కవిత చెప్పారు. ఉద్యమంలో మనల్ని అవహేళన చేసి లాఠీలతో కొట్టించిన వారే మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక పెత్తనం చెలాయించారన్నారు. ఆనాడు పరిపాలన చేసిన కుటుంబంలో తాను కూడా భాగమేనని అందుకు క్షమాపణ మాత్రమే చెబితే సరిపోదని కవిత అన్నారు. సామాజిక తెలంగాణలో కోసం కష్టపడి పనిచేయాల్సి ఉంటుందని...తమ పనితీరు ఎలా ఉంటుందో ముందు ముందు ప్రజలు చూస్తారన్నారు. ప్రజలకు మంచి చేయాలంటే రాజకీయ అధికారం కావాల్సి ఉంటుందన్నారు. రాజ్యాంగ పరంగా ప్రజా ఉద్యమాలను మిళితం చేసి రాజకీయాలు చేస్తామన్నారు. ఏ పార్టీకైనా ఆత్మ నేపథ్యం ఉండాలని...బీఆర్ఎస్ దాన్ని కోల్పోయిందని చెప్పారు. బీఆర్ఎస్ ఆత్మను కోల్పోయినందుకే తెలంగాణ రాష్ట్ర సేన వచ్చిందన్నారు.

### ఆత్మలేని మరబొమ్మ, మారిన మనిషి కేసీఆర్

తన తండ్రి కేసీఆర్ మీద కవిత తీవ్రమైన ఆరోపణలు చేశారు. ఆనాటి కేసీఆర్, నేటి కేసీఆర్ వేరని చెప్పారు. ఆ నాటి కేసీఆర్ చేనేత కార్మికులు చనిపోతే బిక్షాటన చేసి సాయం చేశారని గుర్తు చేశారు. కానీ మారిన, మర మనిషి కేసీఆర్ ఇప్పుడు ప్రజలు కష్టాల్లో ఉన్న బయటకు రావటం లేదన్నారు. వెలుగుమట్లలో, హైడ్రా పేరుతో ఇళ్లు కూల్చేస్తుంటే అయ్యా కేసీఆర్ అని ప్రజలు పిలుస్తుంటే కూడా సార్ బయటకు రావటం లేదన్నారు. ఎక్కడ ఎవరికీ చిన్న కష్టం వచ్చిన ఆ సార్ బయటకు రారు. ఎందుకంటే ఆయన ఆత్మలేని మర బొమ్మ అంటూ కవిత తీవ్ర పదజాలం వాడారు. ఆనాడు సింగరేణిలో కార్మికుడు చనిపోతే వెళ్లి పరామర్శించిన ఆయన...నేడు చేవెళ్లలో బస్సు ప్రమాదంలో చాలా మంది చనిపోయిన సరే పట్టించుకోలేదని విమర్శించారు. అధికారం వచ్చిన తర్వాత ప్రేమ, మమకారం పోయిందా అంటూ ప్రశ్నించారు. అవినీతి చేస్తే కొడుకునైనా, కూతురినైనా సరే వదలనని కేసీఆర్ గతంలో చెప్పారని కవిత గుర్తు చేశారు. కానీ తాను కాళేశ్వరంలో అవినీతి జరుగుతుందని చెబితే ఆ అవినీతి చేసిన పందికొక్కులను పక్కన పెట్టుకొని తననే పార్టీ నుంచి సస్పెండ్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గుంటనక్కలు, తోడేళ్ల చేతుల్లో కేసీఆర్ బందీ అయ్యారన్నారు. ఆర్డీఎస్ ద్వారా నీళ్ల కోసం ఆనాడు పాదయాత్ర చేసిన కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత దాన్ని ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. కేంద్రంతో గొడవ పెట్టుకోకపోయింటే పాలమూరురంగారెడ్డి పూర్తయ్యేదన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన పదేళ్లలో నీళ్ల కోసం లక్షా 89 వేల కోట్లు ఖర్చు చేసి 14 లక్షల ఎకరాలకు మాత్రమే నీళ్లిచ్చారని చెప్పారు. రాష్ట్రంలో ఏదో పీకి కట్టలు కట్టారని పంజాబ్, గుజరాత్, బీహార్ వెళ్లి జాతీయ పార్టీ పెట్టాలని చూశారని విమర్శించారు. పైగా ప్రజలే తప్పు చేశారన్నట్లుగా కేసీఆర్ గారు రాజకీయ పరిణితి కోల్పోయి మాట్లాడుతున్నారని కవిత అన్నారు. తాను ఎన్ని మాట్లాడిన సరే బీఆర్ఎస్ నేతలకు సమాధానం చెప్పటం చేతకావటం లేదన్నారు. ఇప్పుడు కూడా సమాధానం చెప్పకపోతే ప్రజలే బయకు లాగి సమాధానం చెప్పేలా చేస్తారన్నారు.

### సామాజిక న్యాయానికి బద్ధ వ్యతిరేకి బీజేపీ

బీజేపీ అంటేనే సామాజిక న్యాయానికి బద్ధ వ్యతిరేకి అని కవిత విమర్శించారు. ఆ పార్టీ పెద్దలకు అసలు తెలంగాణ ఏర్పాటే ఇష్టం లేదని చెప్పారు. ఒకరు తల్లిని చంపి బిడ్డను వేరు చేశారని అంటే మరొక తలకాయ లేని ఎంపీ తెలంగాణ ఏర్పాటును ఇండియా, పాకిస్తాన్ విభజనతో పోల్చడని గుర్తు చేశారు. తెలంగాణను అవమానించేలా మాట్లాడిన సరే ఇక్కడి బానిస ఎంపీలు నోరు మెదపటం లేదన్నారు. తెలంగాణకు ఒక్క పైసా ఇవ్వకపోయిన సరే ప్రశ్నించటం లేదన్నారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా ఏడు మండలాలను ఆంధ్రాలో కలిపారని చెప్పారు. పోలవరం కారణంగా భద్రాచలం వద్ద ఐదు గ్రామాలు మునిగిపోయే పరిస్థితి ఉందని ఆ గ్రామాలను తెలంగాణకు తేవాలని బీజేపీ ఎంపీలను కవిత డిమాండ్ చేశారు. ఈ అంశంపై జాగృతి పోరాటం చేసిందని కేంద్రానికి, ఆంధ్రా ప్రభుత్వానికి లేఖ రాసిందని ఆమె గుర్తు చేశారు. బీజేపీ ఎంపీలు 8 మంది తెలంగాణ బిడ్డలైతే రాముని గుడి మునిగిపోకుండా ఐదు గ్రామాలను తెలంగాణకు తేవాలని సవాల్ విసిరారు. మొదటి నుంచి కూడా బీజేపీ సామాజిక న్యాయానికి బద్ధ వ్యతిరేకి అని కవిత అన్నారు. మహిళ బిల్లును, కుల గణన, బీసీ బిల్లును తొక్కి పెట్టారన్నారు. పేదలకు కూడు పెట్టే ఉపాధి హామీ పథకాన్ని కూడా లేకుండా చేశారని విమర్శించారు.

### అమర వీరులకు నివాళులు.. భారీగా తరలివచ్చిన కార్యకర్తలు

తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) పార్టీ ప్రకటనకు ముందు బంజారాహిల్స్ లోని నివాసంలో కవిత, అనిల్ దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గన్ పార్క్ లోని అమర వీరుల స్థూపం వద్దకు వెళ్లి నివాళులర్పించారు. అక్కడి నుంచి భారీ ర్యాలీగా మునీరాబాద్ లోని అద్వయ కన్వెన్షన్ సెంటర్ కు చేరుకున్నారు. కన్వెన్షన్ సెంటర్ ప్రధాన ద్వారం (కాళోజీ ద్వారం) వద్ద తెలంగాణలోని అన్ని కళారూపాలకు చెందిన కళాకారులు, తెలంగాణ జాగృతి ఘన స్వాగతం పలికారు. కాళోజీ ద్వారం నుంచి సభా వేదిక వరకు కళాకారులతో కలిసి ర్యాలీగా తరలివచ్చారు. వేదికపైకి చేరుకొని కార్యకర్తలకు పిడికిలి బిగించి అభివాదం చేశారు. అనంతరం పార్టీ పేరును ప్రకటించారు. పసుపు, నీలం, ఆకుపచ్చ రంగులతో పార్టీ జెండాను రూపొందించారు. సౌభాగ్యానికి ప్రతీక అయిన పసుపు, బడుగు, బలహీన వర్గాల సంపూర్ణ వికాసానికి ప్రతీక అయిన నీలం, పాడి పంటలతో అలరారే గ్రామసీమలకు, రైతన్నలకు ప్రతీకగా ఆకుపచ్చ రంగులను జెండాలో పొందుపరిచారు. పసుపు రంగు మధ్యలో నీలిరంగులో తెలంగాణ మ్యాప్ ముద్రించి ఇంగ్లిష్ అక్షరాల్లో టీఆర్ఎస్ అని ముద్రించారు. కింద ఆకుపచ్చ రంగు పట్టీలో తెలంగాణ రాష్ట్ర సేన పేరును ప్రింట్ చేశారు.

### తెలంగాణ సాధన జాగృతి పిడికిలి బిగించి కొట్లాడింది

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, సాంస్కృతిక వికాసం కోసం తెలంగాణ జాగృతి అహర్నిశలు పిడికిలి బిగించి కొట్లాడిందని గుర్తు చేశారు. తెలంగాణ సాంస్కృతిక దీపాన్ని తెలంగాణ జాగృతి కార్యకర్తలు పదిలంగా కాపాడుకున్నారని గుర్తు చేశారు. కాళరాత్రిలో కాగడా మాదిరిగా తెలంగాణ ఉద్యమానికి తెలంగాణ జాగృతి వెలుగునిచ్చిందన్నారు. బతుకమ్మ పండుగ ద్వారా తెలంగాణ సంస్కృతి ఇది అని ప్రపంచానికి జాగృతి చాటిచెప్పిందని ఆమె చెప్పారు. ఐతే ఏ లక్ష్యం కోసం తెలంగాణ సాధించుకున్నామో ఆ లక్ష్యాలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ భవిష్యత్ ను రాసుకోవటానికి తాను కొత్త పార్టీతో ముందుకు వచ్చానని చెప్పారు. తన జీవితంలో ఇది మరుపురాని రోజు అన్నారు.

### భారీ సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలు

కల్వకుంట్ల కవిత రాజకీయ పార్టీ ప్రకటన సభకు తెలంగాణ నలుమూలల నుంచి జాగృతి కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. 1,500 బస్సులు, 2 వేలకు పైగా ఇతర వాహనాల్లో మునీరాబాద్ కు చేరుకున్నారు. సుమారు 40 వేల మంది కార్యకర్తలు తరలిరావడంతో సభా ప్రాంగణం జనంతో కిక్కిరిసిపోయింది. సభ అనంతరం కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయ్యింది. పార్టీ ప్రకటన అనంతరం క్యాడర్ తో కలిసి కల్వకుంట్ల కవిత భారీ ర్యాలీగా హైదరాబాద్ కు తిరిగివచ్చారు.





# హైదరాబాద్ జైపూర్‌లోనూ జయభేరి

పంతొమ్మిదో సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జోరు చూపిస్తోంది. ఉప్పల్‌లో హ్యాట్రిక్ విజయాలకు కొనసాగింపుగా జైపూర్‌లో రాజస్థాన్ రాయల్స్‌ను చిత్తు చేసింది. వైభవ్ సూర్యవంశీ(103) రికార్డు సెంచరీతో సవాల్ విసిరిన ఆతిథ్య జట్టుపై ఇషాన్ కిషన్(74), అభిషేక్ శర్మ(57) పిడుగల్లే విరుచుకుపడ్డారు. అర్ధ శతకాలతో గెలుపు పునాది వేసిన ఈ ఇద్దరూ వెంటవెంటనే ఔటైనా హెన్రిచ్ క్లాసెన్(29), నితీశ్ రెడ్డి(36)లు దూకుడుగా ఆడి సన్‌రైజర్స్‌కు నాలుగో విజయం కట్టబెట్టారు. డబుల్ హెడర్ రెండో మ్యాచ్‌లోనూ ఛేజింగ్ జట్టే గెలుపొందింది. ఏప్రిల్ 13న ఉప్పల్ స్టేడియంలో రాజస్థాన్‌ను చిత్తుగా ఓడించిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈసారి జైపూర్‌లోనూ జయభేరి మోగించింది. ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ(103) రికార్డు శతకంతో హైదరాబాద్ ముందు భారీ లక్ష్యాన్ని నిలిపింది రాజస్థాన్. అయితే.. ఓపెనర్ ట్రావిస్ హెడ్(6) మళ్లీ విఫలమయ్యాడు. జోఫ్రా ఆర్చర్ ఓవర్లో తొలి బంతికి తప్పించుకున్నా.. ఐదో బంతికి వికెట్ కీపర్ జురెల్ చేతికి చిక్కాడు. అనంతరం ఇషాన్ కిషన్(74), అభిషేక్ శర్మ(57)లు దూకుడుగా డారు. 55 బంతుల్లో 132 రన్స్ జోడించిన ఈ ద్వయాన్ని ఫెరీరా విడదీశాడు. బౌండరీ లైన్ వద్ద ఆర్చర్ క్యాచ్‌తో అభిషేక్ వెనుదిరిగాడు. అప్పటికీ సన్‌రైజర్స్ విజయానికి 60 బంతుల్లో 90 రన్స్ కావాలి. ధనాదన్ ఆడుతున్న ఇషాన్ ఔటయ్యాక హెన్రిచ్ క్లాసెన్(29), నితీశ్ రెడ్డి(36)లు గెలుపు బాధ్యత తీసుకున్నారు. వీరిద్దరూ బౌండరీలతో చెలరేగి జట్టును గెలుపు దిశగా నడిపారు. అయితే.. విజయానికి 9 పరుగుల అవసరమైన వేళ బ్రిజేష్ ఓవర్లో నితీశ్ ఎల్బీగా, బిష్ణోయ్ క్యాచ్ పట్టగా క్లాసెన్ వెనుదిరిగారు. ఆ తర్వాత సలీల్ అరోరా(7 నాటౌట్), అనికేత్ వర్మ(1 నాటౌట్)లు లాంఛనం పూర్తి చేశారు. ఐదు వికెట్ల తేడాతో గెలుపొందిన హైదరాబాద్ నాలుగో విజయంతో టాప్4లో స్థానాన్ని పదిలం చేసుకుంది.

ఐపీఎల్ సంచలనం వైభవ్ సూర్యవంశీ(103) సొంత గడ్డపై శతకంతో విరుచుకుపడ్డాడు. తోపు బౌలర్లను ఉతికేస్తున్న ఈ చిచ్చరపిడుగు ఈసారి సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలర్లకు దడ పుట్టిస్తూ 36 బంతుల్లోనే వంద కొట్టేశాడు. తొలి ఓవర్ నుంచే అటాకింగ్ గేమ్‌తో రాజస్థాన్ రాయల్స్ స్కోర్ బోర్డును ఉరికించిన వైభవ్.. ధ్రువ్ జురెల్(51)తో కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. డెత్ ఓవర్లలో డొనొవాన్ ఫెరీరా(33) మెరిసినా వరసగా వికెట్లు తీసిన సన్‌రైజర్స్ బౌలర్లు రాజస్థాన్‌ను పరిమితం చేశారు.




# ఛేజింగ్‌లో కింగ్స్.. రికార్డు

పంతొమ్మిదో సీజన్‌లో ఓటమెరుగని పంజాబ్ కింగ్స్ ఐపీఎల్ చరిత్రను తిరగరాసింది. ప్రత్యర్థి మారినా, లక్ష్యం ఎంతైనా సరే అలవోకగా ఛేదిస్తున్న పంజాబ్ ఈ టోర్నీ చరిత్రలోనే అత్యధిక స్కోర్‌ను ఉఫ్‌మనిపించి రికార్డు నెలకొల్పింది. కేఎల్ రాహుల్(152 నాటౌట్) సెంచరీతో 265 పరుగుల సవాల్ విసిరిన ఢిల్లీకి షాకిస్తూ ఓపెనర్లు ప్రభ్‌సిమ్రన్ సింగ్(76), ప్రియాన్ష్ ఆర్య(43)లు ఆకాశమే హద్దుగా చెలరేగి విజయానికి బాటలు వేశారు. స్వల్ప వ్యవధిలోనే మూడు వికెట్లు పడినా.. శ్రేయాస్ అయ్యర్(71 నాటౌట్) మరోమారు కెప్టెన్ ఇన్నింగ్స్‌తో జట్టును గెలిపించాడు. ఆరు వికెట్లతో విక్టరీ కొట్టని పంజాబ్ 13 పాయింట్లతో అగ్రస్థానాన్ని మరింత పదిలం చేసుకుంది.

ఐపీఎల్ 19లో పంబాజ్ కింగ్స్ ధాటికి రికార్డులు బద్ధలైపోతున్నాయి. ఎదురైన ప్రత్యర్థినల్లా ఓడిస్తున్న పంజాబ్ ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక లక్ష్యాన్ని కరిగించేసి రికార్డు పట్టేసింది. అరుణ్ జైట్లీ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్ భారీ స్కోర్‌తో గెలుపుపై ధీమాతో ఉండగా.. మేము ఎంతైనా కొట్టేస్తామంటూ పంజాబ్ హిట్టర్లు జట్టుకు ఆరో విజయాన్ని కట్టబెట్టారు.

రికార్డు ఛేదన కావడంతో తొలి నాలుగు ఓవర్లలో ఓపెనర్లు ప్రియాన్ష్ ఆర్య(43), ప్రభ్‌సిమ్రన్ సింగ్(76)లు ఇరగమరగ దంచేశారు. నబీ వేసిన తొలి ఓవర్లో చెరొక సిక్సర్ బాదిన .. ఆపై ముకేశ్ కుమార్ ఓవర్లో తలొక సిక్సర్‌తో ఢిల్లీకి హడలెత్తించారు. అక్షర్ పటేల్‌ను ఉతికేసిన ప్రియాన్ష్ 4, 6, 6తో ఇవర్రై రన్స్ పిండుకున్నాడు. అయితే.. ఉతుకుడే మంత్రగా సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పిన ఈ ద్వయాన్ని అక్షర్ విడదీసి ఢిల్లీకి బ్రేకిచ్చాడు. అనంతరం కుల్దీప్ యాదవ్(246) వరస ఓవర్లలో ప్రభ్‌సిమ్రన్, కూపర్ కొన్నొల్లీను ఔట్ చేసి పంజాబ్‌ను ఒత్తిడిలో పడేశాడు. కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్(71 నాటౌట్), ఇంప్యాక్ట్ సబ్ నేహల్ వధేరా(17)లు.. బాధ్యత తీసుకున్నారు. విప్రజ్ నిగమ్ ఓవర్లో వధేరా ఔటైనా దూకుడు తగ్గించని అయ్యర్ కుల్దీప్ ఓవర్లో వరసగా రెండు సిక్సర్లు బాది ఈ సీజన్‌లో మూడో అర్ధ శతకం సాధించాడు. అంతే.. కొండంత లక్ష్యం చూస్తుండగానే మంచుముక్కలా కరిగిపోయింది. నట్టూ వేసిన 19వ ఓవర్లో శశాంక్ సింగ్(19 నాటౌట్) ఫోర్, అయ్యర్ సిక్సర్ బాదగా మరో ఓవర్ ఉండగానే ఆరు వికెట్లతో పంజాబ్ జయభేరి మోగించింది.

సొంత మైదానంలో ఢిల్లీ క్యాపిటల్స్ ఓపెనర్ కేఎల్ రాహుల్(152 నాటౌట్) ఆకాశమే హద్దుగా చెలరేగి శతకంతో గర్జించాడు. అరుణ్ జైట్లీ స్టేడియంలో అభిమానులను బౌండరీల వర్షంలో మంచెత్తిన రాహుల్ పంజాబ్ కింగ్స్ బౌలర్లకు మూడు చెరువుల నీళ్లు తాగించాడు.

పటిష్టమైన పంజాబ్ బౌలింగ్ దళాన్ని తుత్తునియలు చేసిన రాహుల్.. రెండో వికెట్‌కు నితీశ్ రానా(91)తో కలిసి 220 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. అర్ష్‌దీప్ సింగ్ వేసిన ఇన్నిగ్స్ ఆఖరి ఓవర్లో బౌండరీ ఢిల్లీ భారీ స్కోరందించాడు.



## బోరు మోటారు ప్రారంభం

**వేసవిలో తాగునీటి సరఫరా కోసం చర్యలు తీసుకుంటాం - చైర్మన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి**

**జయభేరి, శామీర్ పేట్, ఏప్రిల్ 25 :**

తాగునీటి అవసరాల కోసం చర్యలు తీసుకుంటున్నట్లు అలియాబాద్ మున్సిపల్ చైర్మన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులో మున్సిపల్ సాధారణ నిధులతో నూతనంగా వేయనున్న బోర్ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ వేసవి కాలంలో తాగునీటి అవసరాల కోసం బోర్ లు వేయిస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో నీటి సరఫరా మెరుగుపర్చేందుకు గాను చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ చంద్రశేఖర్, మున్సిపల్ ఏ ఈ సన షాహిన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానికులు బాలేష్, ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు

## క్రికెట్ కిట్లు పంపిణీ చేసిన సర్పంచ్



**జయభేరి, తుర్కపల్లి, ఏప్రిల్ 25 :**

తుర్కపల్లి మండలం చోక్ల తండా గ్రామంలో యువకులకు సర్పంచ్ భూక్య రాజారాం నాయక్ క్రికెట్ కిట్టును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం, శరీర దారుఢ్యం పెరుగుతుందని అన్నారు. యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, క్రీడలు ఆడి ఆరోగ్యంగా ఉండి, ఊరికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భూక్య రామకోటి నాయక్, యువకులు పాల్గొన్నారు.

## పోలీసుల పేరుతో దళారుల దందా




**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మండలం తాటికోల్ గ్రామంలో పోలీసుల పేరుతో దళారులు సాగిస్తున్న వసూళ్ల పర్వం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. భార్యాభర్తల మధ్య తలెత్తిన వివాదాన్ని పరిష్కరిస్తామని నమ్మబలికి, బాధితుడి నుంచి భారీ మొత్తంలో నగదు వసూలు చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

**అసలేం జరిగిందంటే**

తాటికోల్ గ్రామానికి చెందిన జూలూరు నగేష్ అనే వ్యక్తికి తన భార్యతో గొడవలు జరుగుతున్నాయి. ఈ వివాదాన్ని పరిష్కరించే క్రమంలో గ్రామ పెద్దగా చెప్పుకునే జూలూరు రేణు గౌడ్ మధ్యవర్తిత్వం వహించారు. ఈ క్రమంలో సర్కిల్ ఇన్ స్పెక్టర్ (సిఐ) కి ఇవ్వాలని, అప్పుడే కేసు సద్దుమణుగుతుందని నమ్మబలికి నగేష్ వద్ద నుంచి ఒక లక్ష రూపాయలు తీసుకున్నట్లు బాధితుడు ఆరోపిస్తున్నారు.

**వరుస ఆరోపణలు  అధికారుల పేరు దుర్వినియోగం**

గతంలో కూడా సదరు వ్యక్తులు సీఐ పేరు చెప్పి ఇలాగే వసూళ్లకు పాల్పడినట్లు సమాచారం. పోలీసు అధికారుల ప్రమేయం ఉందో లేదో తెలియదు కానీ, వారి పేరును అడ్డం పెట్టుకుని గ్రామస్థుల మధ్య పంచాయతీల్లో దళారులు చక్రం తిప్పుతుండటం పట్ల స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. తన వద్ద నుండి లక్ష రూపాయలు వసూలు చేసి మోసం చేశారని బాధితుడు నగేష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంపై బాధితుడు స్వయంగా సీఐని కలిసి ఫిర్యాదు చేయగా, పూర్తి స్థాయిలో విచారణ జరిపి నిందితులపై చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.

**విచారణలో తేలాల్సిన నిజాలు**

నిజంగానే ఈ దందాలో పోలీసుల పాత్ర ఉందా లేక దళారులు అమాయక ప్రజలను భయపెట్టి పోలీసుల పేరుతో జేబులు నింపుకుంటున్నారా అన్న కోణంలో విచారణ జరగాల్సి ఉంది. గ్రామాల్లో ఇలాంటి మధ్యవర్తుల మోసాలకు గురి కావద్దని, నేరుగా పోలీసులను ఆశ్రయించాలని ఉన్నతాధికారులు సూచిస్తున్నారు.

## ఐపీఎల్‌లో వైభవ్ రికార్డు సెంచరీ

**సన్‌రైజర్స్ గెలుపు భాధ్యత టాపార్డర్‌దే..!**

ఐపీఎల్ సంచలనం వైభవ్ సూర్యవంశీ(103) సొంత గడ్డపై శతకంతో విరుచుకుపడ్డాడు. తోపు బౌలర్లను ఉతికేస్తున్న ఈ చిచ్చరపిడుగు ఈసారి సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలర్లకు దడ పుట్టిస్తూ 36 బంతుల్లోనే వంద కొట్టేశాడు. తొలి ఓవర్ నుంచే అటాకింగ్ గేమ్‌తో రాజస్థాన్ రాయల్స్ స్కోర్ బోర్డును ఉరికించిన వైభవ్.. ధ్రువ్ జురెల్(51)తో కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. డెత్ ఓవర్లలో డొనొవాన్ ఫెరీరా(33) మెరిసినా వరసగా వికెట్లు తీసిన సన్‌రైజర్స్ బౌలర్లు రాజస్థాన్‌ను పరిమితం చేశారు. ఉప్పల్ స్టేడియంలో డకౌటైన వైభవ్ సూర్యవంశీ (103 : 37 బంతుల్లో 5 ఫోర్లు, 12 సిక్సర్లు) జైపూర్‌లో సన్‌రైజర్స్‌పై పగబట్టినట్టే ఆడాడు. అప్పుడు తనను మొదటి ఓవర్లోనే ఔట్ చేసిన ప్రఫుల్ హింగే(149)కు చుక్కలు చూపిస్తూ వరసగా నాలుగు సిక్సర్లు బాదేసిన వైభవ్.. అనంతరం కమిన్స్ బౌలింగ్‌లో బంతిని స్టాండ్స్‌లోకి పంపి ఔరా అనిపించాడు. ఇషాన్ మలింగ ఓవర్లో యశస్వీ జైస్వాల్ ఆడిన బంతిని వెనక్కి పరుగెడుతూ క్లాసెన్ క్యాచ్ అందుకోగా తొలి వికెట్ పడింది. అనంతరం.. ధ్రువ్ జురెల్(51) జతగా రెచ్చిపోయిన ఈ చిచ్చరపిడుగు 15 బంతుల్లోనే అర్ధ శతకంతో విరుచుకుపడ్డాడు. వైభవ్ వికెట్ దక్కడంతో సన్‌రైజర్స్ బౌలర్లు 'హమ్మయ్య బతికిపోయాం' అని ఊపిరి పీల్చుకున్నారు. రియాన్ పరాగ్‌ను కమిన్స్ బౌల్డ్ చేయగా.. సిక్సర్లతో విరుచుకుపడిన డొనొవాన్ ఫెరీరా(33)ను ఫుల్‌టాస్‌తో మలింగ బోల్తా కొట్టించాడు.



# రాయ్ లక్ష్మీ గ్లామర్ ట్రీట్ మామూలుగా లేదుగా..

రాయ్ లక్ష్మి ఇండస్ట్రీకి వచ్చి అప్పుడే 20 ఏళ్లు గడిచిపోయింది. 2005లో ఓ తమిళ సినిమాతో ఇండస్ట్రీకి పరిచయమైన రాయ్.. అదే ఏడాది 'కాంచనమాల కేబుల్ టీవీ' చిత్రంతో తెలుగు ఆడియన్స్‌ని పలకరించింది. కానీ తెలుగులో కంటే తమిళ్‌లోనే ఎక్కువ పాపులారిటీ తెచ్చుకుంది. దీంతో తెలుగులో అప్పుడప్పుడూ ఒకటి అరా సినిమాల్లో మాత్రమే కనిపించింది. కానీ టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకూ చాలా స్పెషల్ సాంగ్స్ చేసింది రాయ్ లక్ష్మి. ఈ సాంగ్స్ అన్నీ సూపర్ హిట్ కావడం విశేషం. కాంచన మాల కేబుల్ టీవీ, కాంచన వంటి సినిమాల్లో హీరోయిన్‌గా నటించిన రాయ్ లక్ష్మి ప్రస్తుతం ఫుల్ చిల్ అవుతుంది. తాజాగా ఇటలీ వెకేషన్‌కి వెళ్లిన రాయ్.. అక్కడ అందాలు ఆరబోస్తూ ఫ్యాన్స్‌కి ట్రీట్ ఇచ్చింది. రాయ్ లక్ష్మి షేర్ చేసిన లేటెస్ట్ పిక్స్‌లో గ్లామర్ ట్రీట్ ఆ రేంజ్‌లో ఉంది. ఇప్పటివరకూ దాదాపు 10 చిత్రాల్లో స్పెషల్ సాంగ్స్ చేసింది రాయ్ లక్ష్మి. అందులో ఖైదీ నెం.150లో చిరంజీవి పక్కన రత్తాలు రత్తాలు అంటూ రాయ్ వేసిన స్టెప్పులు థియేటర్లో గోలగోల పెట్టించాయి.




# మైఖేల్ జాక్సన్ బయోపిక్‌కు కొనసాగింపు ఉంటుందా..

పాప్ ప్రపంచానికి రారాజుగా నిలిచిన మైఖేల్ జాక్సన్ జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కిన ప్రతిష్టాత్మక చిత్రం "మైఖేల్" ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అభిమానులను ఆకట్టుకుంటోంది. నిజ జీవితంలో మైఖేల్ జాక్సన్ మేనల్లుడు అయిన జాఫర్ జాక్సన్ ప్రధాన పాత్రలో నటించడం ఈ సినిమాకు మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది. ఈ లెజెండరీ గాయకుడిని ఎంతగానో ఆరాధించే అభిమానులు సినిమా చూసి భావోద్వేగానికి లోనవుతున్నారు. ఈ బయోపిక్‌లో మైఖేల్ జాక్సన్ జీవితంలోని ముఖ్య ఘట్టాలను ఆవిష్కరించిన తీరు ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. అయితే సినిమా విడుదలైన వెంటనే మరో ఆసక్తికరమైన చర్చ మొదలైంది. అదేంటంటే... ఈ కథను ఒక్క భాగంలోనే ముగిస్తారా? లేక రెండో భాగం కూడా ఉంటుందా? అనే ప్రశ్న.
ఈ సందేహాలకు కారణం సినిమా ద్వితీయార్థంలో కనిపించే కొన్ని సూచనలు. కథ పూర్తిగా ముగియకుండా, మరింత చెప్పాల్సిన అంశాలు మిగిలినట్లుగా చూపించడంతో రెండో భాగంపై సంకేతాలు ఇచ్చినట్టుగా అభిమానులు భావిస్తున్నారు. ఇదే సమయంలో రెండో భాగానికి సంబంధించిన శీర్షికపై కూడా ఊహాగానాలు మొదలయ్యాయి.ప్రస్తుతం వినిపిస్తున్న ప్రచారం ప్రకారం, మొదటి భాగం "మైఖేల్"గా విడుదల కాగా, రెండో భాగానికి "మైఖేల్ జాక్సన్" అనే పూర్తి పేరునే టైటిల్‌గా పెట్టవచ్చని వార్తలు వినిపిస్తున్నాయి. ఇది వినడానికి సాధారణంగా అనిపించినా, ఇందులో ఒక లోతైన భావన ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి. మొదటి భాగంలో వ్యక్తిగత జీవితాన్ని, రెండో భాగంలో ఆయన సంపూర్ణ లెజెండరీ ప్రయాణాన్ని చూపించేలా ప్లాన్ చేస్తున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అంతేకాదు, రెండో భాగాన్ని 2028 ఏప్రిల్‌లో విడుదల చేసే అవకాశముందన్న మరో వార్త కూడా ప్రచారంలో ఉంది. అయితే ఈ విషయాలపై చిత్ర బృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. దీంతో ఇవన్నీ కేవలం ఊహాగానాలేనా? లేక నిజంగానే రెండో భాగం వస్తుందా? అన్న ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. మొత్తానికి, "మైఖేల్" సినిమా విజయంతో మైఖేల్ జాక్సన్ జీవిత కథపై మరింత ఆసక్తి పెరిగింది. రెండో భాగంపై వస్తున్న ఈ వార్తలు నిజమైతే, ఈ లెజెండరీ బయోపిక్ అరుదైన ఘనతను సొంతం చేసుకునే అవకాశముంది.

# 'వారణాసి'కి అదే పునాది

అగ్ర హీరో మహేశ్‌బాబు హీరోగా, ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ వరల్డ్ మూవీ 'వారణాసి'కి చెందిన గ్లింప్స్‌ని మెక్సికోలో జరుగుతున్న 'కామిక్‌కాన్ ఎక్స్‌పీరియన్స్ 2026'లో ప్రదర్శించారు. ఈ సందర్భంగా వీడియో ద్వారా అక్కడి ప్రేక్షకులకు



రాజమౌళి సందేశాన్నందించారు. 'తెరపై ఓ అద్భుత ప్రపంచాన్ని ఆవిష్కరించడమంటే నాకిష్టం. 'బాహుబలి'లోని మాహిష్మతి నిర్మాణానికి మెక్సికోలోని ఓ నగరం నాకు స్ఫూర్తి. మేధాసంపత్తి కలిగిన మీలాంటి వ్యక్తుల ద్వారానే అలాంటి నగరాల గురించి తెలుసుకోగలిగాను. మనసుల్ని తాకే భావోద్వేగాలు కథలో ఉంటే, ఆ కథ ఏ దేశ ప్రజల్లోకైనా తేలిగ్గా వెళ్లిపోతుంది. ప్రస్తుతం నేను చేస్తున్న 'వారణాసి' సినిమాకు అదే ఫౌండేషన్. పాతికేళ్లుగా సినిమాలు చేస్తున్నా. కష్టపడి తెరకెక్కించిన సినిమాకు ప్రపంచస్థాయి గుర్తింపు లభిస్తే ఆనందాన్ని మాటల్లో చెప్పలేం. 'ఆర్ఆర్ఆర్' విషయంలో అలాంటి ఆనందాన్ని పొందాను. 'నాటు నాటు' పాటకు ప్రపంచమంతా కాలు కదిపినప్పుడు.. ఆ మూమెంట్స్ చూసి ఉద్వేగానికి లోనయ్యాను. నేను సినిమాలు ఎందుకు తీస్తున్నానో నాకప్పుడర్థమైంది' అంటూ ఎమోషనల్‌గా మాట్లాడారు రాజమౌళి. ఈ ఈవెంట్‌కి రాజమౌళి కుమారుడు ఎస్.ఎస్.కార్తికేయ ప్రత్యక్షంగా హాజరయ్యారు. ఈ వేడుకలో ప్రదర్శించిన 'వారణాసి' గ్లింప్స్‌ని మీడియాకు విడుదల చేస్తారని అంతా భావించారు. కానీ ఆ వీడియో బయటకు రాకుండా చిత్రబృందం జాగ్రత్తలు తీసుకున్నది.

# ఇండస్ట్రీలో సంచలనం..

సినీరంగంలో తక్కువ సమయంలోనే విపరీతమైన ఫాలోయింగ్ సంపాదించుకున్న హీరోయిన్ ఆమె. కొన్నాళ్ల క్రితం తెలుగు కుర్రాళ్ల కలల రాణి ఆమె. రవితేజ, ప్రభాస్ వంటి స్టార్ హీరోలతో బ్లాక్ బస్టర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. కానీ కెరీర్ మంచి ఫాంలో ఫాంలో ఉండగానే 27 ఏళ్ల వయసులో సినిమాలకు గుడ్ బై చెప్పేసింది. ప్రస్తుతం పెళ్లి చేసుకుని తల్లిగా, భార్యగా తన లైఫ్ గడిపేస్తుంది. ఆమె మరెవరో కాదు. హీరోయిన్ రిచా గంగోపాధ్యాయ్. చాలా తక్కువ సమయంలోనే ఒక అరుదైన ఘనతను సాధించారు. తన కెరీర్‌లో ఆమె ఆరు ఉత్తమ నటి అవార్డులను గెలుచుకున్నారు. ఆ తర్వాత, చాలా మంది నటీమణులు ఇంకా అవకాశాల కోసం ఎదురుచూస్తున్న సమయంలోనే అంటే కేవలం 27 ఏళ్ల వయసులోనే సినిమాలకు దూరమయ్యారు. అందుకు కారణం ఆమె మార్కెటింగ్ చదవాలనుకోవడమే. రిచా మిచిగాన్‌లో పెరిగింది. అక్కడ, 2007లో న్యూజెర్సీలో జరిగిన 26వ వార్షిక అందాల పోటీలో ఆమె మిస్ ఇండియా యూఎస్ఏ టైటిల్‌ను గెలుచుకుంది. అదే సంవత్సరంలో మిస్ మిచిగాన్, మిస్ కంజీనియాలిటీ, మిస్ ఫోటోజెనిక్ టైటిళ్లను కూడా కైవసం చేసుకుంది. 2008లో, ఆమె ముంబైకి వెళ్లి, అనుపమ్ ఖేర్ యాక్టింగ్ స్కూల్ 'యాక్టర్ ప్రిపేర్స్'లో చేరింది. రెండేళ్లలోపే రానా నటించిన లీడర్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఆ తర్వాత వెంకటేశ్ నటించిన నాగవల్లి చిత్రంలో ఛాన్స్ కొట్టేసింది. రవితేజ జోడిగా మిరపకాయ్ సినిమాలో నటించింది. ప్రభాస్, అనుష్క కలిసి నటించిన మిర్చి సినిమాతో రిచా కెరీర్ మారిపోయింది. ఈ మూవీతో తెలుగులో విపరీతమైన ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. కేవలం నాలుగేళ్ల సినీ ప్రయాణంలో మూడు భాషలలో మొత్తం సినిమాలు చేసింది. 2013 అక్టోబర్‌లో, ఆమె తన MBAను చదవడానికి సినిమాల నుండి తప్పుకుంటున్నట్లు ప్రకటించింది. ఆఫ్ఘనిస్తాన్‌లో పనిచేసిన మాజీ US ఆర్మీ అధికారి అయిన తన భర్త జో లాంగెల్లాను కలిసింది. వారిద్దరూ 2019లో వివాహం చేసుకున్నారు. వారికి మే 2021లో ఒక కుమారుడు జన్మించాడు.



# జైలులో వచ్చిన ఐడియా



## 'ఖల్‌నాయక్ రిటర్న్స్'

'ఖల్‌నాయక్' (1993) చిత్రం సంజయ్‌దత్ కెరీర్‌లో ఓ మైలురాయి. ఆ రోజుల్లో యువతరాన్ని ఉర్రూతలూగించి కల్ట్ క్లాసిక్‌గా నిలిచింది. తాజాగా ఈ చిత్రానికి 'ఖల్‌నాయక్ రిటర్న్స్' పేరుతో సీక్వెల్‌ను ప్రకటించారు. శనివారం ముంబయిలో జరిగిన ఈవెంట్‌లో సినిమా తాలూకు ఇంట్రో టీజర్‌ను రిలీజ్ చేశారు. ఇందులో 'ఖల్‌నాయక్' థీమ్‌ని ఉపయోగించడం హైలైట్‌గా నిలిచింది. టీజర్‌లో ఐకానిక్ యాంటీ హీరో భల్లు పాత్రలో సంజయ్‌దత్ సరికొత్త మేకోవర్‌తో కనిపించారు.
ఈ సందర్భంగా మాట్లాడిన సంజయ్‌దత్.. 1993 ముంబయి పేలుళ్లకు సంబంధించిన కేసులో జైలులో ఉన్నప్పుడు 'ఖల్‌నాయక్' సీక్వెల్ ఐడియా వచ్చిందని చెప్పారు. 'ఈ సినిమాకు సీక్వెల్ తీస్తే ఎలా ఉంటుందని జైలులోని చాలా మంది ఖైదీలను అడిగాను. అందరూ బాగుంటుందని చెప్పారు. సీక్వెల్ కాన్సెప్ట్ ఎలా ఉండాలో ఓ పేపర్ మీద రాసివ్వమని ఖైదీలందరినీ కోరాను. వారు ఇచ్చిన వందలకొద్ది పేజీలను చదివినప్పుడు సీక్వెల్‌కు సంబంధించిన ఐడియా తట్టింది. బెయిల్ మీద బయటికి వచ్చాక ఈ స్క్రిప్ట్‌ను డెవలప్ చేశా' అన్నారు. ఈ కార్యక్రమంలో 'ఖల్‌నాయక్' చిత్ర దర్శకనిర్మాత సుభాష్‌ఘాయ్ కూడా పాల్గొన్నారు. సీక్వెల్ మేకింగ్‌లో తాను సూచనలు అందించడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన చెప్పారు. జ్యోతిదేశ్ పాండే 'ఖల్‌నాయక్ రిటర్న్స్'కు క్రియేటివ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**